ప్రజాపక్షం
జిల్లా అనుబంధం
కరీంనగర్ సిరిసిల్ల పెద్దపల్లి జగిత్యాల నిర్మల్
ఆదిలాబాద్ మంచిర్యాల నిజామాబాద్ కామారెడ్డి
శుక్రవారం | 13 జూన్, 2025 | పేజీలు :08

## స్కావెంజర్లకు ఒకరోజు శిక్షణ..



**ప్రజాపక్షం/సారంగాపూర్ :** మండలంలోని ఆయా గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలల్లో పనిచేస్తున్న స్కావెంజర్లకు బుధవారం మండలంలోని చించోలి(బి) జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో ఒకరోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించినట్లు ఎంఈఓ మధుసూదన్ తెలిపారు.పాఠశాలల్లోని తరగతి గదులు టాయిలెట్స్ వాషింగ్ పాఠశాల ఆవరణ మొదలగు వాటియందు ఏ విధంగా శుభ్రం చేయాలి అనే విషయంపై నిపుణులచే శిక్షణ ఇచ్చి శుభ్రతకు అవసరమయ్యే వస్తువులచే తర్ఫీదు ఇచ్చినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రమేష్,మహేశ్వర్,రవీందర్,స్కావెంజర్లు పాల్గొన్నారు.

# మొక్కలతోనే మానవ మనుగడ




**ప్రజాపక్షం/ఖానాపూర్ రూరల్:** పర్యావరణాన్ని పరిరక్షించేందుకు మొక్కలు నాటి,వాటిని సంరక్షించాలని జిల్లా పంచాయతీ అధికారి శ్రీనివాస్ అన్నారు.గురువారం డీపీఓ శ్రీనివాస్ ఖానాపూర్ మండల ప్రత్యేకాధికారి,సీపీఓ జీవరత్నం,మండల అధికారులతో కలిసి మండలంలోని మస్కాపూర్ గ్రామంలో పర్యటించారు.ఈ సందర్భంగా ఆయన గ్రామంలోని పంచాయతీ కార్యాలయ రికార్డులను,నర్సరీ,సెగ్రిగేషన్ షెడ్,వర్మీ కంపోస్టు తయారీని పరిశీలించారు.అనంతరం గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించి వనమహోత్సవంలో బాగంగా మండల అధికారులు,సిబ్బందితో కలిసి మొక్కలు నాటారు.ఆయన మాట్లాడుతూ మొక్కల పెంపకం వల్లనే వాతావరణ సమతుల్యత ఏర్పడి మానవజాతి మనుగడ సాధ్యమవుతుందని అన్నారు.అందుకే మొక్కలు నాటి పర్యావరణాన్ని రక్షించాలని కోరారు.గ్రామాల్లో మొక్కల పెంపకం,పారిశుధ్యానికి అధిక ప్రాధాన్యత నివ్వాలని సూచించారు.ప్రతీ ఒక్కరూ బాధ్యతగా మొక్కలు నాటి మొక్కలను సంరక్షించాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సునీత,ఎంపీఓ చిక్యాల రత్నాకర్ రావు,మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ అబ్దుల్ మజీద్,పంచాయతీ కార్యదర్శి కల్పన,తదితరులు పాల్గొన్నారు.

## మత్తు పదార్థాల నివారణపై

# వ్యాసరచన పోటీలు



**ప్రజాపక్షం/ కాగజ్‌నగర్ :** కాగజ్‌నగర్ పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మత్తు పదార్థాల నిరోధక విభాగం ఆధ్వర్యంలో విద్యార్థులకు మత్తు పదార్థాలు తీసుకోవడం వలన కలిగే దుష్ప్రభావాలు, వాటి నివారణ గురించి వ్యాసరచన, వక్తృత్వ, పెయింటింగ్ పోటీలను నిర్వహించారు. ఈ సందర్బంగా కళాశాల ప్రిన్సిపల్ కె. శ్రీదేవి మాట్లాడుతూ మత్తు పదార్థాలను తీసుకోవడం వలన కలిగే దుష్ప్రభావాలు, ఆరోగ్యం పైన వాటి ప్రభావం గురించి వివరించారు. యువత మత్తు పదార్థాలకు లోనవ్వకుండా తామే స్వీయ నియంత్రణ కలిగి ఉండాలని పేర్కొన్నారు. మత్తు పదార్థాల నిరోధక విభాగం కో ఆర్డినేటర్ శారద మాట్లాడుతూ మత్తు పదార్థాల్లో ఉండే రకాలు, అవి నాడీ వ్యవస్థపై చూపే ప్రభావాలు వాటి వలన మానవుడు విచక్షణ కోల్పోయి క్రూర ప్రవర్తన కలిగి ఉంటారని పేర్కొన్నారు. కావున విద్యార్థులు ఎవరు వాటికి బానిస అవకుండా దూరంగా ఉండాలని ఎవరైనా తీసుకున్నట్లు తెలిస్తే పోలీస్ అధికారులకు ఫిర్యాదు చేయడాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ దేవేందర్ రెడ్డి, వెంకటేశం, కృష్ణవేణి పాల్గొన్నారు.

## పాఠశాల ప్రారంభం రోజే

# పాఠ్యపుస్తకాల అందజేత..

**ప్రజాపక్షం/సోన్ :** మండలంలోని న్యూ వెల్మల్ జెడ్పి ఉన్నత పాఠశాలలో పాఠశాలల పునఃప్రారంభం రోజున గురువారం పాఠ్యపుస్తకాలతో పాటు స్కూల్ యూనిఫాంలను అమ్మ ఆదర్శ పాఠశాల అధ్యక్షుడు బొడ్డు గోదావరి,విడిసి అధ్యక్షుడు జిలకర వేణు ల చేతుల మీదుగా విద్యార్థులకు అందజేశారు.ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి విద్యార్థులు వీటిని వినియోగించుకొని మంచి సత్ప్రవర్తనతో,ఉన్నత లక్ష్యం దిశగా విద్యను అభ్యసించి ముందుకెళ్లాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ప్రాధానోపాధ్యాయులు విద్యాసాగర్,ఉపాధ్యాయులు విద్యార్థిని,విద్యార్థులు పాల్గొన్నారు.



# విద్యార్థినులకు గులాబీ పూలతో స్వాగతం..

**ప్రజాపక్షం/నిర్మల్ టౌన్ :** నిర్మల్ పట్టణంలోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల సోమవారపేట్ యందు గురువారం నూతన విద్యా సంవత్సర ప్రారంభ సందర్భంగా విద్యార్థినిలకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు,ఉపాధ్యాయులు గులాబీ పూలను ఇచ్చి స్వాగతం పలికారు.నూతన విద్యా సంవత్సర ఆరంభాన్ని పురస్కరించుకొని పాఠశాలను ఈ రోజు మామిడి తోరణాలతో,అరటి,కొబ్బరి ఆకులతో అందం గా అలంకరించారు.విద్యార్థులకు స్వాగతం పలుకుతూ మైదానంలో రంగవల్లులను తీర్చిదిద్దారు.పాఠశాలలోని తరగతి గదులను,వరండాలను,సమావేశ వేదికను త్రివర్ణ బెలూన్లతో అలంకరించారు.ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమాలలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ముడారపు పరమేశ్వర్ మాట్లాడుతూ విద్యార్థినిలు ప్రతిరోజు సక్రమంగా పాఠశాలకు హాజరు కావాలని కోరారు.తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్చాలని అభ్యర్థించారు.ప్రభుత్వ పాఠశాలలో ఉచితంగా పఠ్యపుస్తకాలు,నోటు పుస్తకాలను,యూనిఫామ్ లను అందచేయుచున్నదని అన్నారు.ఉదయం విద్యార్థులకు రాగిజావ తో పాటు మధ్యాహ్నం శూచి,రుచికరమైన భోజనాన్ని కూడా ఇస్తున్నట్లు తెలిపారు.తల్లిదండ్రుల ఆకాంక్షల మేరకు పాఠశాలలో కంప్యూటర్ ఆధారిత కృత్రిమ మేధ విద్య బోధించబడుచున్నదని వెల్లడించారు.అనుభవజ్ఞులైన ఉపాధ్యారయుల చే బోధనగా వించబడుచున్నదని,విద్యార్థులు పాఠ్యరంగాలతో పాటు సహ పాఠ్య కార్యకలాపాలలో రాణించేలా వారిని తీర్చిదిద్దుతున్నట్లు వెల్లడించారు.పాఠశాలల్లో విద్యార్థుల మానసిక,ఆరోగ్య,శారీరక పెంపుదలకు యోగా,క్రీడా,సాంస్కృతిక కార్యక్రమాలు కూడా నిర్వహించబడుతున్నాయని చెప్పారు.వీటన్నిటిని తల్లిదండ్రులు వినియోగించుకోవాలని అందుకు తమ బడిఇడు పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్చాలని కోరారు.ప్రైవేట్ పాఠశాల పై గల మోజును వీడాలని,ఆర్థికగా భారాన్ని తగ్గించుకోవడానికి ప్రభుత్వ పాఠశాలలను ఎన్నుకోవాలని సూచించారు. అనంతరం విద్యార్థులకు పాఠ్యపుస్తకాలను, నోటు పుస్తకాలను అందజేశారు. ఈ కార్యక్రమాలలో పాఠశాల ఉపాధ్యాయులు జాఫర్, మనోహర్ రెడ్డి, లక్ష్మణ్, ఉజ్మా, శకుంతల, నివేదితలతో పాటు పోషకులు, స్థానిక ప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.



# బాలికపై అసభ్యకరంగా ప్రవర్తించిన నిందితుడికి 3 ఏళ్ల జైలు

**ప్రజాపక్షం/గొల్లపల్లి :** మైనర్ బాలిక యొక్క ఇంట్లోకి ప్రవేశించి అసభ్యకరంగా ప్రవర్తించిన నిందితుడికి జగిత్యాల ఫాస్ట్ ట్రాక్ ప్రత్యేక న్యాయస్థానం గురువారం 3 ఏళ్ల జైలు శిక్ష 12, 200 జరిమాన విధించింది .ప్రాసిక్యూషన్ కథనం ప్రకారం గొల్లపల్లి పోలీస్ స్టేషన్ పరిధికి చెందిన నిందితుడు రెడపాక శ్రీనివాస్ (26) మైనర్ బాలిక యొక్క ఇంట్లోకి ప్రవేశించి అసభ్యకరంగా ప్రవర్తించినాడు .2021 లో జరిగిన ఈ ఘటనపై బాధితురాలు గొల్లపల్లి పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయగా అప్పటి ఎస్సై జీవన్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేయగా కోర్టు కానిస్టేబుల్ శ్రీధర్ సాక్షులను ప్రవేశపెట్టగా ప్రాసిక్యూషన్ తరపున ప్రత్యేక పబ్లిక్ ప్రాసిక్యూటర్ రామకృష్ణ రావు తమ వాదనలు వినిపించారు. సాక్ష్యులను విచారించగా నేరం రుజువు కావడంతో నిందితుడు రెడపాక శ్రీనివాస్‌కు 3 సంవత్సరాల జైలు శిక్ష రూ.12,200 జరిమాన విధిస్తూ జిల్లా న్యాయమూర్తి సి. రత్నా పద్మావతి తీర్పునిచ్చారు. నిందితుడికి శిక్ష పడటానికి కృషిచేసిన పిపి జీవన్, సతీష్, సిఎంఎస్ఎస్. ఐ శ్రీకాంత్ ,కోర్టు కానిస్టేబుల్ శ్రీధర్ ,సి ఎం ఎస్ కానిస్టేబుల్‌లు రాజు, కిరణ్ కుమార్ లను జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ అభినందించారు.

# పోచమ్మ తల్లికి మొక్కులు చెల్లింపు

**ప్రజాపక్షం/మల్లాపూర్ :** మండల కేంద్రంలోని గ్రామాభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో గురువారం పోచమ్మ తల్లికి అన్ని కుల సంఘాల ఆధ్వర్యంలో మొక్కులు చెల్లించుకున్నారు. ఈ మేరకు పోతరాజుల విన్యాసాలు, డప్పు చప్పుళ్లతో అమ్మవారికి ప్రత్యేక నైవేద్యాలను సమర్పించి బలిదానాలు చేసి, పాడి పంటలు సమృద్ధిగా పండాలని పిల్లాపాపలను చల్లంగా చూడాలని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ అభివృద్ధి కమిటీ చైర్మన్ సంఘ రాజన్న, వైస్ చైర్మన్ ఇల్లెందుల తుక్కారాం, నాయకులు శరత్, రవీందర్, లింగస్వామి గౌడ్, ముప్కెరి రాజ్ కుమార్, కమిటీ సభ్యులు ముప్కెరి రమేష్, జీవన్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, మండ స్వామి, మహేష్ రెడ్డి, వివిధ కుల సంఘాల పెద్ద మనుషులు, గ్రామస్థులు ఉన్నారు.

# ఘనంగా పాఠశాలల పునఃప్రారంభ దినోత్సవ వేడుకలు..



**ప్రజాపక్షం/మామడ :** ప్రయివేటుకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలలో నాణ్యమైన విద్యనందించాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ ఉపాధ్యాయులను ఆదేశించారు.మామడ మండలం కొరిటికల్ గ్రామంలోని ప్రభుత్వ ఉన్నత,పాథమిక పాఠశాలల్లో గురువారం పాఠశాల పునఃప్రారంభోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులకు స్కూల్ యూనిఫార్ములు,పాఠ్యపుస్తకాలు పంపిణి చేశారు.ఈ సందర్భంగా అదనపు కలెసక్టర్ మాట్లాడుతూ,ప్రయివేటుకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలలో నాణ్యమైన విద్యతో పాటు,మెరుగైన వసతులు కల్పించాలని సూచించారు.విద్యార్థులు అభ్యాసంలో ఉత్తమంగా రాణించాలని,ప్రభుత్వం అందిస్తున్న సదుపాయాలను సమర్థవంతంగా వినియోగించుకోవాలని కోరారు.ప్రతీ తల్లిదండ్రులు పిల్లలను ప్రభుత్వ పాఠశాలలోనే చేర్పించాలని కోరారు.విద్య ప్రమాణాలు పెంపు కోసం జిల్లా యంత్రాంగం కట్టుబడి పనిచేస్తోందని వివరించారు.అనంతరం పాఠశాల ప్రాంగణంలో అధికారులు,ఉపాధ్యాయులతో కలిసి అదనపు కలెక్టర్ మొక్కలు నాటి నీరు పోశారు.ఈ కార్యక్రమంలో ప్రాంతీయ విద్యాధికారి సత్యనారాయణ రెడ్డి,జిల్లా విద్యాధికారి పి.రామరావు,ఉపాధ్యాయులు,అభివృద్ధి సమితి సభ్యులు,తల్లిదండ్రులు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో హాజరైనారు.

# పట్టుకున్న కలప జాడేది..

**ప్రజాపక్షం/మల్లాపూర్ :** రేగుంట గ్రామంలో అక్రమంగా కలపను నరికి రహస్య ప్రాంతంలో నిల్వ చేయగా ఫారెస్ట్ ఫ్లైయింగ్ స్క్వాడ్ అధికారులు దాడులు నిర్వహించి పెద్ద మొత్తంలో స్వాధీనం చేసుకుని సంబంధిత అధికారులకు అప్పజెప్పినట్లు సమాచారం. కాగా పట్టుకున్న కలప విలువెంత, అది అధికారుల పర్యవేక్షణలో ఉందా లేక మరొకచోట భద్రపరిచారా అనే అనుమానాలు స్థానికుల్లో వ్యక్తం అయి పుకార్లు చక్కర్లు కొట్టాయి. కాగా సంబంధిత అధికారులకు స్థానిక పాత్రికేయులు సంప్రదించగా రాష్ట్రస్థాయి అధికారులు జిల్లాలో పర్యటించడంతో కేసు నమోదు చేయడం లేటుగా అయిందని, సాయంత్రం లోగా అందిస్తామని చెబుతూ పొంతన లేని సమాధానాలు చెప్పడం విశేషం. ఉన్నత స్థాయి అధికారులు దృష్టి సారించి పెద్ద మొత్తంలో పట్టుబడిన కలప వివరాలపై విచారణ చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు.

# మరుగుదొడ్ల నిర్మాణానికి నిధులు కేటాయించాలి.

**ప్రజాపక్షం/మల్లాపూర్ :** ఉమ్మడి కరీంనగర్, ఆదిలాబాద్, మెదక్, నిజామాబాద్ పట్టభద్రుల ఎమ్మెల్సీ చిన్నమైల్ అంజిరెడ్డిని బిజెపి మండల శాఖ అధ్యక్షుడు గోపిడి శ్రీనివాస్ రెడ్డి గురువారంయ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మొగిలిపేట, మల్లాపూర్ గ్రామాలకు చెందిన సియం రిలీఫ్ ఫండ్ దరఖాస్తులను అందించి, మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో మరుగుదొడ్ల సమస్య వివరించి నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని కోరారు. ఇందుకు ఎమ్మెల్సీ అంజిరెడ్డి సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు.

# సాయుధ దళాల పతాక నిధికి విద్యుత్‌శాఖ మాజీ ఉద్యోగి విరాళం

**ప్రజాపక్షం/నిజామాబాద్ ప్రతినిధి :** దేశ రక్షణ కోసం తమ జీవితాలను త్యాగం చేస్తూ తమ భార్య పిల్లలను ఇంటి దగ్గరే ఉంచి ఎక్కడో దేశ సరిహద్దులలో దేశ రక్షణ కోసం భారత ప్రజల సుఖశాంతుల కోసం పని చేస్తున్న భారత త్రివిధ దళాల సేవలు మరువలేనివని అందుకే వారి సంక్షేమానికి దేశ పౌరునిగా చేయూతనందిస్తూ వారికి సంఘీభావం తెలుపుతూ సాయుధ దళాల పతాక నిధికి లక్ష రూపాయల చెక్కును కృష్ణమూర్తి శర్మ (పంతులు ) విద్యుత్ శాఖ ఉద్యోగి (రిటైర్డ్) కామారెడ్డి వాస్తవ్యులు ప్రాంతీయ సైనిక సంక్షేమాధికారి నిజామాబాద్, కామారెడ్డి జిల్లాల అధికారి రమేష్ అందజేశారు. తదుపరి ప్రాంతీయ సైనిక సంక్షేమాధికారి కృష్ణమూర్తి శర్మను శాలువతో సత్కరించి అభినందిస్తూ శర్మను స్ఫూర్తిగా తీసుకుని కామారెడ్డి, నిజామాబాద్ జిల్లాల నుండి వ్యాపారస్తులు ప్రజలు దేశ రక్షణలో విధులు నిర్వహిస్తున్న సైనికులకు వారి కుటుంబానికి స్వచ్ఛందంగా విరాళాలనందించి ఆదుకోవాలని తెలుపుతూ దేశ రక్షణ కోసం త్యాగాల కన్న మించిన త్యాగం మరి ఏది లేదని కొనియాడారు. ఈ సన్మాన కార్యక్రమంలో మించిన త్యాగం మరి ఏది లేదని కొనియాడారు. ఈ సన్మాన కార్యక్రమంలో ప్రాంతీయ సైనిక సంక్షేమాధికారి రమేష్, కార్యాలయ సిబ్బంది గంగామోహన్, ఉమేర్ పాల్గొన్నారు.



# విద్యార్థులకు ఏకరూప దుస్తుల పంపిణీ




**ప్రజాపక్షం/ధర్మపురి :** జగిత్యాల జిల్లా ధర్మపురి మండలంలోని జైన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం విద్యార్థులకు ఏకరూప దుస్తులు, ఉచిత పాఠ్యపుస్తకాలు, నోట్‌బుక్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఏపిసి చైర్మన్ సుజాత, కాంగ్రెస్ పార్టీ ధర్మపురి నియోజకవర్గ బ్లాక్ అధ్యక్షులు, గ్రామ మాజీ ఎంపిటిసి కుంట సుధాకర్, మాజీ సర్పంచ్ కుడిక్యాల మహేష్, వివోఏ లావణ్య, అల్లె రమేష్, కట్ట లక్ష్మణ్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు చంద్ర హరి, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# భూ భారతిలో దరఖాస్తుల స్వీకరణ

**ప్రజాపక్షం/ధర్మపురి :** మండలంలోని ఆరెపల్లి గ్రామంలో గురువారం నిర్వహించిన భూ భారతి కార్యక్రమంలో దరఖాస్తులను స్వీకరించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఈ కార్యక్రమానికి డిప్యూటీ తహశీల్దార్ సుమన్ హజరై ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరించారు. భూ సమస్యలున్న వారు భూ భారతి లో దరఖాస్తులు చేసుకోవాలని, నెల రోజుల్లోగా సమస్యలు పరిష్కరించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ లు భాస్కర్, శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శి మహేష్ తదితరులు ఉన్నారు.




# నూకపల్లిలో బోనాల పండుగ



**ప్రజాపక్షం/మల్యాల :** జగిత్యాల జిల్లా మల్యాల మండలం నూక పెల్లి గ్రామం లో గురువారం రోజున గ్రామస్తులు తమ గ్రామదేవతలైన పోచమ్మ,పెద్దమ్మ కు మహా లక్ష్మి అమ్మవారికి,ఇందూరు పోచమ్మ,కొండ పోషమ్మ లకు బోనాలతో,డప్పు చప్పుళ్లతో ఊరేగింపు గా వెళ్ళి నైవేద్యం సమర్పించి ఊరు,వాడ,పిల్ల ,జెల్లా ,ఆవు ,గేదె మంచి గా ఉండేలా చూడండి తల్లులు అంటూ ,వాన దేవుడి కరుణ తో బాగా వర్షాలు కురుసి పాడి పంటలతో పొలాలు పచ్చగా పండి ప్రతి కుటుంబం సుఖ సంతోషాలతో వర్ధిల్లేలా ఆశీర్వదించండి అంటూ గ్రామా దేవత లకు మొక్కులు చెల్లించుకున్నారు.

## సరస్వతి దేవి 11 వార్షికోత్సవం వేడుకలు

నూక పెల్లి అర్బన్ కాలనీలో వెలిసిన జ్ఞాన ధ్యాన విజ్ఞాన సరస్వతి ఆలయ 11 వార్షికోత్సవం గురువారం రోజున నిర్వాహకులు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ ముఖ్య అతిథి గా పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు.ఈ కార్యక్రమం లో ఆలయ సభ్యులు బండారి దివాకర్ రావు,వేణుగోపాల్ రావు పాల్గొన్నారు. వార్షికోత్సవం సందర్భంగా భక్తులకు అన్నదానం చేశారు.

# నేడు విద్యుత్ కోత

**ప్రజాపక్షం/మల్యాల :** మల్యాల మండలం ముత్యంపేట శుక్రవారం రోజున 11 కేవి ముత్యంపేట ఫీడర్ నందు చెట్టు కొమ్మలు తొలగించనున్నందున విద్యుత్ సరఫరా ఉదయం 08:30 గంటల నుండి మధ్యాహ్నం 12:00 గంటల వరకు నిలిపి వేయనున్నట్లు ఏ ఈ ద యానంద్ పత్రిక ప్రకటన లో తెలిపారు. దీని వలన మల్యాల సబ్ స్టేషన్ పరిధిలో ముత్యంపేట వ్యవసాయబావులకు , గ్రామానికి విద్యుత్ అంతరాయం ఏర్పడుతుందని ఏ ఈ వివరించారు.

కొండగట్టు సబ్ స్టేషన్ లో 5MVA ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటు

ప్రజా పక్షం/మల్యాల : జగిత్యాల జిల్లా మల్యాల మండలం ముత్యంపేట కొండగట్టు సబ్టేషన్ లో గురువారం నూతనంగా 5 MVA పవర్ ట్రాన్స్ఫార్మర్ ను జిల్లా ఎస్. ఈ సాలియా నాయక్ ఆధ్వర్యంలో ఛార్జ్ చేయడం జరిగింది.దీనివలన కొండగట్టు టెంపుల్ కు ,గృహాలకు వ్యవసాయనికి విద్యుత్ సరఫరా నిరంతరాయంగా ఉంటుందని అని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో

# మంత్రులను కలిసిన కాంగ్రెస్ నాయకులు

**ప్రజాపక్షం/జగిత్యాలటౌన్ :** గురువారం హైదారాబాద్ మినిస్టర్ క్వార్టర్స్‌లో మంత్రివర్యులు దుద్దిల్ల శ్రీధర్‌బాబు, అడ్లూరి లక్ష్మణ్‌కుమార్‌లను జగిత్యాల పట్టణ కాంగ్రెస్ సీనియర్ నాయకులు మాజీ కౌన్సిలర్ రేపల్లే హరికృష్ణ మర్యాదపూర్వకంగా కలిసి ప్రత్యేక అభినందనలు తెలిపారు.



# కాసిపేట 1 ఇంక్లైన్‌లో ఐఎన్‌టియుసి ‘బాయి బాట’



ప్రజాపక్షం/ కాసిపేట : మందమర్రి ఏరియాలోని కాసిపేట 1 ఇంక్లైన్ గనిలో ఐఎన్‌టియూసి ఆధ్వర్యంలో ‘బాయిబాట’ కార్యక్రమం నిర్వహించారు. ఐఎన్‌టియూసి సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్ ఆదేశాల మేరకు చేపట్టిన ఈ కార్యక్రమంలో కార్మికుల సమస్యలను తెలుసుకుని, యాజమాన్యంతో చర్చించి పరిష్కరించినట్లు ఐఎన్‌టియూసి సీనియర్ వైస్ ప్రెసిడెంట్ కాంపెల్లి సమ్మయ్య వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సింగరేణి సంస్థను నష్టాల నుంచి గట్టెంక్కించడంలో జనక్ ప్రసాద్ కీలక పాత్ర పోషించారని , దివంగత ప్రదాని పివి నరసింహరావు, ఆర్థిక మంత్రి మన్మోహన్ సింగ్‌లను కలిసి వడ్డీ మాఫీ చేయించిన ఘనత ఆయనకే దక్కుతుందని గుర్తు చేశారు. నూతన గనుల ఏర్పాటు, మూసివేసిన గనుల పునరుద్ధరణ కోసం జనక్ ప్రసాద్ రాష్ట్ర ప్రబుత్వంతో నిరంతరం సంప్రదింపులు జరుపుతున్నారని తెలిపారు. మారుపేర్ల మార్పుపై తక్షణమే ఆదేశాలు ఇవ్వాలని జనక్ ప్రసాద్ ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కను కోరగా వెంటనే అధికారులకు ఆదేశాలు జారీ చేశారని అతి త్వరలోనే మారు పేర్ల మార్పుపై అధికారిక ఆదేశాలు వస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు. రానున్న రోజుల్లో హైదరాబాద్‌లో సూపర్ స్పెషాలిటి ఆసుపత్రి ఏర్పాటుకు జనక్ ప్రసాద్ కృషి చేస్తారని, ఇన్‌కమ్ ట్యాక్స్‌పై పెర్క్స్ మినహాయింపు, సొంత ఇంటి కల నెరవేర్చేందుకు రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డితో మాట్లాడి భూమి ఇప్పించేందుకు జనక్ ప్రసాద్ ప్రయత్నిస్తున్నారని ఏరియా ఉపాధ్యాక్షుడు దేవ భూమయ్య తెలిపారు. అధికారులు కార్మికులను ఇబ్బందులకు గురిచేయకుండా, సమన్వయంతో ఉత్పత్తిని పెంచాలని విజ్ఞప్తి చేశారు. జాయింట్ జనరల్ సెక్రటరి మిట్ట సూర్యనారాయణ మాట్లాడుతూ కార్మికుల హక్కులు సాధనకు ఐఎన్‌టియూసి ఎన్నో త్యాగాలు చేసిందని, గతంలో గెలిచిన సంఘం వారసత్వ ఉద్యోగాలను పోగొట్టిందని విమర్శించారు. ఈ కార్యక్రమంలో సెంట్రల్ కమిటి కార్యదర్శి శంకర్ రావు, ప్రచార కార్యదర్శులు పానుగంటి వెంకట స్వామి, బన్న లక్ష్మణ్ దాస్, చారి, కార్యవర్గ సభ్యులు, ఏరియా నాయకులు, ఫిట్ సెక్రటరి తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాలు అందజేత



ప్రజాపక్షం/వాంకిడి :వాంకిడి మండలంలోని బెండర గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాలను మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గురునునే నారాయణ అందజేసి భూమిపూజ చేశారు. ఆయన మాట్లాడుతూ దేశంలో ఎక్కడ లేని విధంగా తెలంగాణ రాష్ట్ర ప్రజా ప్రభుత్వంలో అర్హులైన ప్తరీ పేదవారికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయడం జరుగుతుందని అన్నారు. వాంకిడి కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు మండోకార్ అనిల్, బెండర గ్రామ అధ్యక్షులు వాడై పాండు, మహిళా కంగ్రెస్ అధ్యక్షురాలు ఉష, ఇందిరమ్మ కమిటి సభ్యులు గణేష్, గ్రామ పంచాయతీ కార్యదర్శి , లబ్దిదారులు పాల్గొన్నారు.

## మహిళ సాధికారతకు ఐఎన్‌టియుసి కృషి



ప్రజాపక్షం/ శ్రీరాంపూర్ :సింగరేణి వ్యాప్తంగా సంస్థలో మహిళా సాధికారతను బలోపేతం చేయడానికి ఐఎన్‌టియూసి యూనియన్ సుదీర్ఘ కార్యాచరణ చేపట్టినట్లు శ్రీరాంపూర్ బ్రాంచ్ సీనియర్ కేంద్ర ఉపాధ్యాక్షులు జెట్టి శంకర్ రావు అన్నారు. గురువారం ఆయన మాట్లాడుతూ యూనియన్ సెక్రటరి జనరల్, తెలంగాణ రాష్ట్ర మినిమం వేజెస్ అడ్వైజరీ బోర్డు చైర్మన్ బి జనక్ ప్రసాద్ ఆదేశాలతో సింగరేణి వ్యాప్తంగా మహిళా ఉద్యోగుల నుండి స్థానిక ఏరియా కమిటీలను ఏర్పాటు చేసి, వారి అభ్యున్నతికి అవసరమైన దిశగా చర్యలు తీసుకుంటున్నట్లు అధికారికంగా ప్రకటించారు. ఈ నేపథ్యంలో ఐఎన్‌టియూసి మహిళా విభాగం అధ్యక్షురాలు శేషరత్నం, ఆర్జి 1 మహిళా అధ్యక్షురాలు దార సుశీల, జెట్టి శంకర్రావు నేతృత్వంలో ఏరియా వర్క్ షాప్, డిస్పెన్సరీలు, జిఎం ఆఫీస్ డిపార్ట్మెంట్లలో పర్యటించి మహిళా ఉద్యోగుల సమస్యలను నేరుగా తెలుసుకున్నారు. మహిళా ఉద్యోగులకు తగిన విధంగా సూటబుల్ ప్లేస్‌మెంట్లు కల్పించాలని, లైంగిక వేధింపుల నుండి రక్షణ కల్పించాలని, ఉద్యోగ ఒత్తిడి నివారణ చర్యలు, పని ప్రదేశాల్లో మహిళలకు తగిన రెస్ట్ రూమ్ సౌకర్యాలు, ఇతర విభాగాల్లో క్లరికల్, క్యాటగిరీ పనులు చేస్తున్న మహిళలకు యాక్టింగ్ అలవెన్స్‌లు తదితర సమస్యలను పరిష్కరించాలన్నారు. స్థానిక కమిటిలతో సమన్వయం చేస్తూ ఏరియా బ్రాంచ్, కేంద్ర స్థాయి నాయకత్వం ద్వారా జనక్ ప్రసాద్ దృష్టికి తీసుకెళ్లి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కేంద్ర నాయకులు గరిక స్వామి, కలవేన శ్యామ్, తిరుపతి రాజు, ఏనుగు రవీందర్ రెడ్డి, చాట్ల అశోక్, ఏరియా నాయకులు బ్రహ్మచారి, ప్రసాద్, వెంకటేశ్వర్లు, ముత్తయ్య, శివ, సురేష్ యాదవ్, ధనలక్ష్మి , వర్క్‌షాప్ ఫిట్ కార్యదర్శి రమేష్, సతీష్, నీలం సదయ్య, తిరుపతి పాల్గొన్నారు.

## బాలకార్మికుల సంకెళ్లు తెంచుదాం.. ప్రభుత్వానికి ఫిర్యాదు చేద్దాం

ప్రజాపక్షం/మందమర్రి:ప్రపంచ బాల కార్మిక వ్యవస్థ వ్యతిరేక దినోత్సవం సందర్భంగా సోషలిస్టు రిపబ్లిక్ అసోసియేషన్ సభ్యులు మందమర్రి పట్టణ కూడలిలో ప్రజలకు అవగాహన కల్పించారు. బాల కార్మికుల సంకేళ్లను తెంచుదాం.. ప్రభుత్వానికి ఫిర్యాదు చేద్దాం అనే నినాదంతో సంఘ అధ్యక్షుడు అడ్వకేట్ రాజలింగు మోతే మాట్లాడుతూ బాలలు బాల కార్మిక వ్యవస్థలో మగ్గిపోతే దేశ భవిష్యత్తు అంధకారం అవుతుందని అందుకే బాలలకు తగిన విద్యాభ్యాసం శిక్షణ అందించి సమాజానికి విలువైన మానవ వనరులుగా తీర్చిదిద్దాలని అన్నారు. బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనకు ప్రభుత్వంతో పాటు సమాజం కూడా బాద్యతగా గుర్తించాలని, వ్యవసాయ సంస్కరణలు, ఉపాధి కల్పన పథకాలు పేదవారికి సాంకేతిక నైపుణ్యాలు పెంపొందించడం, ఆవ్యవస్థీకృత రంగాలను ప్రోత్సహించడం, సహకార సంఘాలు ఏర్పాటు చేయడం, సాంఘిక భద్రత పథకాల రూపకల్పన వంటి చర్యల ద్వారా పరోక్షంగా బాల కార్మిక వ్యవస్థను నిర్మూలించడానికి ఉపయోగపడతాయని అన్నారు. ప్రభుత్వం ఇటువంటి పథకాలపై ప్రత్యేకంగా దృష్టి సారించి బాలలను, బాల కార్మికులుగా మార్చే వారిపైన మనందరం ప్రభుత్వంకు ఫిర్యాదు చేసి వారి సంకేళ్లను తెంచే బాధ్యత తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సంఘ రాష్ట్ర నాయకులు సైకాలజిస్ట్ డాక్టర్ అంబాల సమ్మయ్య, సభ్యులు రాజుపాల్గొన్నారు.

## పదోతరగతిలో శతశాతం సాధనకు కృషి



ప్రజాపక్షం/పెంచికల్‌పేట్ :మండలంలోని జడ్‌పిటిఎస్‌ఎస్ చేడ్వాయిలో పేరెంట్స్, టీచర్స్ సమావేశం గురువారం ఇంచార్జి ప్రధానోపాధ్యాయులు తంగడిపెల్లి రాకేష్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత విద్యాసంవత్సరం పదో తరగతిలో 88.46శాతం ఫలితాలను సాధించడం జరిగిందని, ఈ విద్యా సంవత్సరం శతశాతం సాధనకు కృషిచేస్తామని తెలిపారు. తల్లిదండ్రులు తమ పిల్లలను క్రమ తప్పకుండా పాఠశాలకు పంపించాలని ఆయన కోరారు. విద్యార్థిని విద్యార్థులకు నూతన పాఠ్యపుస్తకాలను, నోట్‌బుక్‌లను, యూనిఫామ్స్‌ను పంపిణి చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటి చైర్మన్ టి. తార, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు అశోక్ చందర్, గౌతమ్, గ్రామస్థులు సిహెచ్ శ్రీనివాస్, ఎస్‌కె ఇస్మాయిల్, ఎస్ సాయికిరణ్, టి. రవి, ఉత్తం బిశ్వాస్, సిఆర్‌పి డి. శ్రీనివాస్, ఉపాధ్యాయులు సంతోష్‌కుమార్, రాజకమలాకర్‌రెడ్డి, శిల్ప, ద్రుపదబాయి, సుమిత, శ్రీనివాస్,పాల్గొన్నారు.

## విద్యార్థులను క్రమం తప్పకుండా బడికి పంపించాలి

ప్రజాపక్షం/కాగజ్‌నగర్ రూరల్ : కాగజ్‌నగర్ మండలంలోని వల్లకొండ గ్రామంలో గత రెండు సంవత్సరాల నుండి మూతపడి ఉన్న పాఠశాలను పునః ప్రాంభించడం జరిగిందని గ్రామంలోని తల్లిదండ్రులు క్రమం తప్పకుండా తమ పిల్లలను బడికి పంపించాలని కాగజ్‌నగర్ మండల విద్యాధికారి వాసాల ప్రభాకర్ కోరారు. కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా కాగజ్‌నగర్ మండలంలోని వల్లకొండ పాఠశాలను కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు చిలుకూరు సత్యనారాయణ ఆధ్వర్యంలో కాగజ్‌నగర్ మండల విద్యాధికారి వాసాల ప్రభాకర్ గురువారం పునః ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంఇఒ మాట్లాడుతూ వల్లకొండ గ్రామంలో గత రెండు సంవత్సరాల నుండి మూతపడి ఉండడంతో గ్రామంలోని పిల్లలు ఇబ్బందులు పడ్డారని పాఠశాల పునః ప్రారంభంతో గ్రామస్థులు చాలా సంతోషంగా ఉన్నారని తెలిపారు. చిన్నపిల్లలు దూర ప్రాంతానికి వెళ్లకుండా సొంత ఊర్లో ప్రభుత్వ పాఠశాలలో చదువుకోవడానికి మార్గం ఏర్పడిందని అన్నారు. విద్యార్థులకు ప్రభుత్వం పౌష్టికాహారం, పాఠ్యపుస్తకాలు, నోట్ పుస్తకాలు ఉచితంగా అందిస్తుందన్నారు. గ్రామస్థులు బడిఈడు పిల్లలను బడిలో చేర్చేందుకు తమ వంతు కృషిచేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఏటుకూరి శ్రీనివాసరావు, సృజన, అనందిత, జ్ఞానేశ్వర్, పిఆర్‌పి ఉమేష్, గ్రామ పెద్దలు, తదితరులు పాల్గొన్నారు.

## మందమర్రి ఏరియాను సందర్శించిన ఎపిఎంఇఎల్ ఎండి నాగరాజు




ప్రజాపక్షం/ మందమర్రి:మందమర్రి ఏరియాను సందర్శించడానికి వచ్చిన ఎపిఎం ఈఎల్ నాగరాజు ఈనెల 30వ తేదిన పదవీ విరమణ చేయబోతున్న సందర్భంగా మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్ జి. దేవేందర్, జిఎం ఆఫీస్ హెచ్ఒడిలు సివిల్ అధికారులు శాలువాతో ఘనంగా సన్మానించి జ్ఞాపికం అందజేశారు. జిఎం కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో జరిగిన ఈ కార్యక్రమం సందర్భంగా జిఎం మాట్లాడుతూ ప్రతీ ఒక్క అధికారికి పదవీ విరమణ అనివార్యమని పదవీ వివరమణ అనంతరం ఆయురారోగ్యాలతో సంతోషంగా వారి జీవనం సాగాలని అన్నారు. నాగురాజు గురించి మాట్లాడుతూ సింగరేణి అన్ని ఏరియాలలో పనిచేసే చాలా అనుభవం కలిగిన వ్యక్తి అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎస్ఒటు జిఎం విజయ ప్రసాద్, ఏరియా ఇంజనీర్ ఎజిఎం ఈఅండ్ఎం వెంకటరమణ, ఎస్‌కె గ్రూప్ ఏజెంట్ ఖాదిర్, పర్సనల్ మేనేజర్ శ్యామ్ సుందర్ పటేల్, ఏరియా సేప్టి ఆఫీసర్ రవీందర్; ఎస్ఈఐఈడికె కిరణ్ కుమార్, డిజిఎం ఆర్‌వి ఎస్ ఆర్ కె. ప్రసాద్, మందమర్రి ఏరియా సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

## ఆయిల్ పామ్ సాగుపై అవగాహన



ప్రజాపక్షం/ సిర్పూర్ (టి):ఉద్యానవన శాఖ ఆద్వర్యంలో పామాయిల్ సాగుపై టోంకిని గ్రామంలో అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ సందర్బంగా అగ్రికల్చర్ ఆఫీసర్ చి. సుప్రజ మాట్లాడుతూ ఉద్యాన శాఖ 90 శాతం రైతి పై ఆయిల్ పామ్ మొక్కల్ని అందిస్తోంది. ఒకసారి నాటితే 30 ఏళ్ల వరకు దిగుబడి ఇస్తుంది. దలారి వ్యవస్థ లేదు. మ్యాట్రిక్స్ కంపెనీ వారే గెలలు కొనుగోలు చేస్తారు. ఎక్కడ అమ్ముకోవాలో అనే బాధ ఉండదు, 15 రోజుల్లో రైతుకి నేరుగా ఖాతాల్లోకి డబ్బులు క్రిటిడ్ అవుతాయి. రైతులు ఆయిల్‌పామ్ పంట వేయడానికి ముందుకు రావాలని కోరుకుంటున్నామని తెలిపారు. వివరాలకు చి. సుప్రజ హార్టికల్చర్ ఆఫీసర్ కాగజ్‌నగర్ డివిజన్ 8977713965ను సంప్రదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మ్యాట్రిక్స్ కంపెని సిఐఒ ఉదయ్‌కుమార్, ఎఫ్ఓ రమేష్, ఎఇఒ నేహ రైతులు, తదితరులు పాల్గొన్నారు.

## మధ్యాహ్న భోజన పథకం మెనూను తప్పనిసరిగా పాటించాలి

ప్రజాపక్షం/పెంచికల్‌పేట్ :మండలంలోని జడ్‌పిఎస్‌ఎస్ చేడ్వాయి కాంప్లెక్స్ పరిధిలోని ప్రధానోపాధ్యాయులకు, కుక్ కం హెల్పర్లకు మధ్యాహ్న భోజన పథకం అమలుపై శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని ఇంచార్జి ఉపాధ్యాయులు తగడపల్లి రాకేష్ తెలిపారు. గురువారం ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మధ్యాహ్న భోజన పథకం మెనూను తప్పనిసరిగా పాటించాలని మే నెల నుండి మధ్యాహ్న భోజనం పెరిగిన బిల్లలు రానున్నాయని తెలిపారు. ఈ శిక్షణ కార్యక్రమానికి రిసోర్స్ పర్సన్‌లుగా ఐ సంతోష్‌కుమార్, వి. సరితలు వ్యవహరించడం జరిగిందని తెలిపారు. స్టాక్ రిజిస్టర్‌లో బ్యాలెన్స్ యాక్చువల్ రైస్ బ్యాలెన్స్ సరిపోవాలని, బడి ప్రారంభానికి ముందు రోజే వంట పాత్రలన్నీంటిని వేడినీటితో బాగా కడిగి శుభ్రం చేసుకోవాలని అన్నారు. అలాగే బియ్యం నిల్వ ఉంచిన గదిలో ఎలుకల పెంట, గాజు ఇనుము సంబంధించిన చువ్వలు మరెవైనా లేకుండా ముందు రోజు శుభ్రం చేసుకోవాలని వంటేటప్పుడు తల వెంట్రుకలు వంటలో పడకుండా క్యాప్, యాప్రాన్ ధరించాలన్నారు. ఈ శిక్షణ కార్యక్రమంలో కస్టర్ రిసోర్స్ పర్సన్ డి. శ్రీనివాస్ , స్కూల్స్ కాంప్లెక్స్ పరిధిలోని ప్రధానోపాధ్యాయులు, కుక్ కం హెల్పర్లు పాల్గొన్నారు.

## 104 పైలెట్ ను పరామర్శించిన ఆసుపత్రి సూపరింటెండెంట్..



ప్రజాపక్షం/ముథోల్ : ముథోల్ ప్రభుత్వ ఆసుపత్రిలో 104 పైలెట్ గా విధులు నిర్వహిస్తున్న గడ్డం సుభాష్ కాలు విరగడంతో గురువారం ఆసుపత్రి సూపరింటెండెంట్ అనిల్ జాదవ్ సిబ్బందితో కలిసి వారి ఇంటికెళ్ళి పరామర్శించారు.ఆరోగ్య విషయాలను వారితో అడిగి తెలుసుకున్నారు.పున పరిస్థితులు రావడానికి సిబ్బంది మొత్తం అండగా ఉంటుందని బలానిచ్చారు.ఎలాంటి సమస్య ఉన్న తమతో సంప్రదించవచ్చన్నారు.త్వరగా కోలుకొని ప్రజలకు సేవ చేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వైద్యులు సాయి సువర్దన్, రాహుల్, ఆసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రెవెన్యూ సదస్సులలో దరఖాస్తులు పెట్టుకోండి..



డిప్యూటీ తహసీల్దార్ రవీందర్ ఆర్ఐ వెంకట నరసయ్య

ప్రజాపక్షం/సారంగాపూర్ : సత్వర భూ సమస్యల కొరకు రెవెన్యూ సదస్సులు దరఖాస్తులు పెట్టుకోవాలని డిప్యూటీ తాసిల్దార్ రవీందర్,ఆర్ఐ వెంకట నరసయ్య తెలిపారు.సారంగాపూర్ మండలంలోని అడెల్లి గ్రామాలలో రెండు బృందాలుగా ఏర్పడి గురువారం రెవెన్యూ సదస్సు నిర్వహించారు.ఈ సందర్భంగా అడెల్లి గ్రామ ప్రజలు భూ సమస్యలు ఉన్నవారు రెవెన్యూ సదస్సుల్లో పాల్గొని తమ సమస్యలను రాతపూర్వకంగా అధికారులకు ఫిర్యాదు చేయడం జరిగింది.మండలంలో అత్యధికంగా భూవివాదాలు గెట్ పంచాయతీలు అధికంగా ఉండడంతో అధికారులు సమస్యలను పరిష్కరించేందుకు సామరస్యంగా ఉండాలని,ఎటువంటి వివాదాలకు తావివ్వకుండా అధికారులను సంప్రదించి సమస్యలను ఉమ్మడిగా కూర్చొని పరిష్కరించుకోవడం ఉత్తమమని సమస్యలున్న వారికి సూచించారు.ఈ కార్యక్రమంలో రెవిన్యూ సిబ్బంది గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## మిగిలిన సీట్ల భర్తీకై దరఖాస్తు చేసుకోండి..

ప్రజాపక్షం/నేరడిగొండ : నేరడిగొండ మండలంలోని బుగ్గారం(బి) గ్రామంలోని తెలంగాణ గిరిజన గురుకుల బాలికల కళాశాల యందు ఇంటర్మీడియట్ సిఇసి,హెచ్ఈసి,గ్రూపుల లో మిగిలిన సీట్ల భర్తీకై దరఖాస్తుల ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపల్ కృష్ణవేణి, తెలిపారు. ఈ సీట్ల కై పదో తరగతి పాసైన విద్యార్థినిలు దరఖాస్తు చేసుకోవాలని ఈ నెల 16న స్పాట్ కౌన్సిలింగ్ నిర్వహిస్తామని అన్నారు.

## సెల్‌ఫోన్ పోతే ఆందోళన వద్దు

ఎస్ఐ ప్రశాంత్



ప్రజాపక్షం/వాంకిడి : సెల్‌ఫోన్ పోయినా, చోరికి గురైనా ఆందోళన చెందవద్దని, సిఇఐఆర్ పోర్టల్ ద్వారా తిరిగి పొందవచ్చని వాంకిడి ఎస్ఐ ఐ. ప్రశాంత్ అన్నారు. వాంకిడి మండలం సరండికు చెందిన దుర్గం తిరుపతి తన మొబైల్‌ను వాంకిడి పోలీస్ స్టేషన్ పరిధిలో పోగొట్టుకుని ఫిర్యాదు చేయడంతో సిఇఐఆర్ పోర్టల్ ద్వారా ట్రేస్ చేసి గురువారం బాధితుడికి అప్పగించినట్లు తెలిపారు. మొబైల్ ట్రేస్ చేయుటలో ప్రతిభ కనబర్చిన పోలీస్ కానిస్టేబుల్ నయీంను ఎస్ఐ ప్రత్యేకంగా అభినందించారు. అనంతరం ఎస్ఐ మాట్లాడుతూ పోగొట్టుకున్న, చోరికి గురైనా ఫోన్లను త్వరితగతిన పట్టుకోవడానికి సిఇఐఆర్ పోర్టల్ ఎంతో ఉపయోగపడుతుందన్నారు. సెల్‌ఫోన్ పోయినా, దొంగిలించబడిన త్వరగా స్పందించి సిఇఐఆర్ పోర్టల్‌లో ఫిర్యాదు చేసినట్లయితే ట్రేస్ కావడానికి ఎక్కువ అవకాశం ఉంటుందని దీనిని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ మేరకు బాధితుడు దుర్గం తిరుపతి పోలీసులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## అతిథి అధ్యాపకుల ఉపాధ్యాయుల కోసం దరఖాస్తుల ఆహ్వానం..

ప్రజాపక్షం/నిర్మల్ టౌన్ : నిర్మల్ పట్టణంలోని సోఫీ నగర్ గురుకుల కళాశాల,పాఠశాలలో అతిథి అధ్యాపకులు,ఉపాధ్యాయులు కోసం దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు గురుకుల కళాశాల,గురుకుల పాఠశాల ప్రిన్సిపల జి.జె.డేనియల్ ఒక ప్రకటనలో తెలిపారు.202526 విద్యా సంవత్సరం గాను,ఇంటర్,పదవ తరగతి వరకు విద్యాబోధన చేయవలసి ఉంటుందని తెలిపారు.కళాశాలలో మ్యాథమెటిక్స్,వృక్షశాస్త్రం జీవశాస్త్రం,సంస్కృతం సబ్జెక్టులు బోధించేందుకు ఖాళీలు ఉన్నాయని తెలిపారు.అభ్యర్థులు బిఈడి సంబంధిత సబ్జెక్టులో పిజి ఉత్తీర్ణులైన వారు అర్హులని పేర్కొన్నారు.మహిళా అభ్యర్థులక ప్రాధాన్యత ఉంటుందన్నారు.అనుభవజ్ఞులకు ప్రాధాన్యత ఉంటుందని విద్యాబోధన డెమో ద్వారా ఎంపిక చేయడం జరుగుతుందని తెలిపారు.ఈనెల 1 లోపు దరఖాస్తు చేసుకొని గురుకుల కళాశాలలో ఉదయం ఈ నెల 14 రోజున 10 గంటలకు డెమోకు హాజరు కావాలని అభ్యర్థులు తప్పనిసరిగా అన్ని ధ్రువీకరణ పత్రాలు వెంట తీసుకురావాలని సూచించారు.

ఎంపిక ప్రక్రియ పూర్తిగా పారదర్శకంగా ఉంటుందని డెమో మార్కుల ఆధారంగా ఎంపిక ఉంటుందని అన్నారు.ఆసక్తి గల అభ్యర్థులు గురుకుల కళాశాలలో దరఖాస్తు చేసుకోవాలని ఇతర వివరాలకు ఫోన్ నెంబర్ 9908016859 నంబర్కు సంప్రదించాలని ఆయన పేర్కొన్నారు.

## ఓపెన్ కాస్టులో భూములు కోల్పోతున్న రైతుల సమస్యలు పరిష్కరించాలి



ప్రజాపక్షం/ఆసిఫాబాద్ : సింగరేణి గోలేటి ఓపెన్ కాస్టులో భూములు కోల్పోతున్న రైతుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఆదిలాబాద్ ఎంపి జి. నగేష్, సిర్పూర్ ఎంఎల్ఎ పాల్వాయి హరీష్‌బాబులను కోరారు. గురువారం జిల్లాలోని పార్టీ కార్యాలయంలో విచ్చేసిన ఎంపి, ఎంఎల్ఎలను సింగరేణి ఓపెన్ కాస్ట్ రైతులు మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఏఐటియూసి జిల్లా ప్రధాన కార్యదర్శి భోగే ఉపేందర్ మాట్లాడుతూ భూములు కోల్పోయిన రైతులకు ఎకరాకు రూ. 60 లక్షలతో పాటు కుటుంబంలో ఒకరికి సింగరేణి ఉద్యోగం ఇవ్వాలని, సింగరేణి యాజమాన్యం, కొంతమంది రెవెన్యూ అధికారులు కలిసి భూములు కోల్పోతున్న రైతులకు అన్యాయం చేస్తున్నారని ఆరోపించారు. తమ డిమాండ్లు పరిష్కరించని యెడల గోలేటి ఓపెన్ కాస్టును అడ్డుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రైతులు కేసరి ఆంజనేయులు గౌడ్, సోనాపూర్ పటేల్ కుమురం దొందేరావు, అరిగెల మధుకర్ గౌడ్, కుమురం భగవంతరావు, కమ్మరి సదయ్య, సిడం తిరుపతితో పాటు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలో మెరుగైన విద్య..



ప్రజాపక్షం/బైంసా : ప్రభుత్వ పాఠశాలలో మెరుగైన విద్య లభిస్తుందని ఆర్ఎంపి సంక్షేమ సంఘం డివిజన్ అధ్యక్షుడు మోహన్ తెలిపారు.ప్రభుత్వ పాఠశాలలు ప్రారంభం సందర్భంగా గురువారం బైంసా పట్టణ కేంద్రంలోని ఏపీ నగర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థిని విద్యార్థులకు ప్రభుత్వం ఉచితంగా అందించే ఏకరూప దుస్తులు పుస్తకాలను పంపిణీ చేసిన సందర్భంగా మాట్లాడారు.ప్రభుత్వ వసతులను సద్వినియోగపరుచుకొని విద్యార్థిని విద్యార్థులు ఉన్నతగా ఎదగాలని సూచించారు,పాఠశాల ప్రధానోపాధ్యాయులు అడెల్లు మాట్లాడుతూ ప్రభుత్వం పేద విద్యార్థుల కోసం ప్రభుత్వ పాఠశాలలో మెరుగైన సౌకర్యాలను కల్పిస్తుందని అన్నారు.ఉత్తమ ఫలితాల కోసం ఉపాధ్యాయ బృందం తీవ్రంగా కృషి చేస్తుందని తెలిపారు.విద్యార్థిని విద్యార్థులు క్రమం తప్పకుండా పాఠశాలలకు హాజరై మెరుగైన ఫలితాల సాధనలో భాగస్వాములు కావాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల కమిటీ అధ్యక్షులు వీణ,గజ్జవ్వ,ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## స్కూల్ యూనిఫారం, పాఠ్యపుస్తకలు అంద-



ప్రజాపక్షం/నేరడిగొండ : నేరడిగొండ మండలంలోని జెడ్పి ఉన్నత పాఠశాలలో పాఠశాల పునఃప్రారంభం ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు పాఠ్యపుస్తకాలతో పాటు స్కూల్ యూనిఫాంలను స్థానిక ఎమ్మెల్యే అనిల్ జాదవ్,చేతుల మీదుగా విద్యార్థులకు అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రభుత్వం విద్యా కోసం ఎంతో కృషి చేస్తున్నదని విద్యార్థులు దాన్ని సద్వినియోగం చేసుకొని ఉన్నత లక్ష్యం దిశగా విద్యను అభ్యసించి ముందుకెళ్లాలని సూచించారు.అనంతరం విద్యార్థులకు ఎలాంటి సమస్యలు ఉన్న నాకు తెలియజేయాలని మీ సమస్యలు తీర్చడానికి మీ వెన్నంటే ఉంటానని తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల ఎంఈఓ భూమారెడ్డి,హెచ్ఎం పద్మ,ఉపాధ్యాయులు విద్యార్థిని,విద్యార్థులు,మాజీ ఎంపీపీ రాథోడ్ సజన్,బిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## బడి గంట మోగింది..

ప్రజాపక్షం/బైంసా : వేసవి సెలవుల అనంతరం బడులు గురువారం తిరిగి పాఠశాలలు తెరుచుకోన్నాయి.ఈ సందర్భంగా బైంసా మండలంలోని వాలేగాం మండల పరిషత్ పాఠశాలల్లో ఉపాధ్యాయులు విద్యార్థుల కు స్వాగతం పలుకారు.ప్రతీ రోజు విద్యార్థులకు చదువుతో పాటు యోగా,ఆటలు,పాటలు,సాంస్కృతిక హంగులు స్కూల్లో ఉటుందని హెచ్ఎం రాధిక అన్నారు.హెచ్ఎం మాట్లాడుతూ..ప్రైవేట్ పాఠశాలల మోజులో పడి ఆర్థికంగా నష్టపోవద్దని,ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యతో అన్ని సౌకర్యాలు కల్పించడంతో పాటు ఉచిత పాఠ్య,నోటు పుస్తకాలు ఉదయం పౌష్టికాహారం,మధ్యాహ్నం రుచికరమైన భోజనం అందిస్తున్నామన్నారు.గ్రామంలోని తల్లిదండ్రులు తమ పిల్లలను చేర్పించి ప్రభుత్వ బడులను కాపాడాలని కోరారు. ప్రధానోపాధ్యాయులు రాధిక, సోనియా, లక్ష్మణ్,విద్యార్థులు, తల్లిదండ్రులు ఉన్నారు.

## కలెక్టర్ కార్యాలయం ముందు కేబుల్ టీవి ఆపరేటర్ల ధర్నా

ప్రజాపక్షం/ నస్పూర్ :మంచిర్యాల జిల్లా కేబుల్ టివి ఆపరేటర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గురువారం నస్పూర్ లోని కలెక్టర్ కార్యాలయం ముందు కేబుల్ టీవి ఆపరేటర్ల ధర్నా చేశారు. జిల్లా కేబుల్ టివి ఆపరేటర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు గూడ రాంరెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షులు దోమల రమేష్ ఆధ్వర్యంలో జిల్లాలోని మండలాల నుంచి కేబుల్ టీవి ఆపరేటర్లు తరలివచ్చారు. కలెక్టర్ కార్యాలయానికి ఆపరేటర్లు ర్యాలీగా వెళ్లి ధర్నా చేశారు. అనంతరం వారి సమస్యలు పరిష్కరించాలని కోరుతూ కలెక్టర్‌కు వినతప్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేబుల్ ఈవీ ద్వారా ప్రతి ఇంటికి ప్రభుత్వ కార్యక్రమాలు, తక్కువ చార్జీలతో ప్రజలకు ప్రత్యేక్ష ప్రసారాలను, వినోద ఛానళ్లను చూపిస్తున్నామని చెప్పారు. గత 30 సంవత్సరాలుగా ప్రజలకు సేవలందిస్తున్న తమపై విద్యుత్ అధికారులు కరెంటు పోల్ టాక్స్ పెంచాలని చూస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికే ఆపరేటర్లు ఎంత భారమైనప్పటికిని విద్యుత్ పోల్ బిల్లు చెల్లిస్తూనే వస్తున్నారని తెలిపారు. వెంటనే పోల్ బిల్లు రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఒకవైపు కేబుల్ టీవీ ఆపరేటర్లకు టీవీ రీచార్జీలు తగ్గి టివి కలెక్టివిటి తగ్గిపోతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వం విద్యుత్ పోల్ బిల్లు రద్దు చేయాలని కోరుతూ కలెక్టర్‌కు విజ్ఞప్తి చేశామన్నారు. అనంతరం జిల్లా విద్యుత్ శాఖ ఎస్ఈకి వినతిపత్రం అందించినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో మంచిర్యాల జిల్లా కేబుల్ టివి ఆపరేటర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధికార ప్రతినిధి భాస్కర్ల రాజేశం, మండల అధ్యక్షుడు సత్యం, తిరుపతి, జైపూర్ అధ్యక్షుడు వెంకన్న, భీమారం అధ్యక్షులు శ్రీకాంత్, చెన్నూర్, లక్షెట్టిపేట, దండేపల్లి, అధ్యక్షులు శ్రీనివాస్, భూమేష్, శంకర్, నాయకులు మల్లేష్, శ్రీనివాస్, లక్ష్మణ్, రాజేందర్, రాగుల మల్లేష్, రాజు, శేఖర్, రవీందర్ పాల్గొన్నారు.

## ఘనంగా ముగిసిన వికసిత కృషి సంకల్ప అభియాన్ ఉత్సవాలు

ప్రజాపక్షం/కాగజ్‌నగర్ రూరల్ :రైతులు, శాస్త్రవేత్తల భాగస్వామ్యంతో భారతదేశ వ్యవసాయం కొత్తపుంతలు తొక్కాలని సిర్పూర్ ఎంఎల్ఎ డాక్టర్ పాల్వాయి హరీష్‌బాబు అన్నారు. ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం వారి కృషి విజ్ఞాన కేంద్ర, బెల్లంపల్లి వ్యవసాయశాఖ కాగజ్‌నగర్, ధనుకా అగ్రిటెక్ ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వికసిత కృషి సంకల్ప అభియాన్ ముగింపు ఉత్సవాలు కాగజ్‌నగర్ మండలంలోని వంజిరి రైతు వేదికలో ఏర్పాటు చేశారు. ఈ ముగింపు ఉత్సవాల కార్యక్రమానికి సిర్పూర్ ఎంఎల్ఎ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎంఎల్ఎ మాట్లాడుతూ రైతులు, శాస్త్ర వేత్తల భాగస్వామ్యంతో వ్యవసాయ సాగుశైలిలో మార్పు తేవాలని తద్వారా పటిష్టమైన, సమగ్రత కలిగిన వ్యవసాయాన్ని ప్రోత్సహించడమే ఈ కార్యక్రమ లక్ష్యమని తెలిపారు. ఆధునిక వ్యవసాయం సాంకేతికతను రైతులకు చేరవేయుట, వాతావరణ ఆధారిత పంటల నిర్వహణ, దిగుబడుల పెరుగుదల, ఆదాయ భద్రతలపై అవగాహన కల్పించడం కోసం కేంద్ర ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం హర్షణీయమని అన్నారు. భవిష్యత్తులో ఇలాంటి మరిన్ని కార్యక్రమాలు నిర్వహించాలని ఆశించారు. రైతులు రసాయనిక ఎరువులు, పురుగుల మందులు అధికంగా వాడకుండా వ్యవసాయ శాస్త్రవేత్తల సలహాలను పాటిస్తూ పంట మార్పిడి పద్ధతులను పాటించాలని సూచించారు. అనంతరం కృషి విజ్ఞాన కేంద్రం బెల్లంపల్లి ప్రోగ్రాం కో ఆర్డినేటర్ డా.కోట శివకృష్ణ మాట్లాడుతూ అభ్యున్నతికి వ్యవసాయంలో వస్తున్న ఆధునిక సాంకేతికతను రైతులకు చేరవేసే ఉద్దేశ్యంతో పాటుగా తక్కువ యూరియా వాడటం, సాగు ఖర్చును తగ్గించడం, అవసరం మేరకు రసాయనాలను వినియోగించాలి.

## మృతుల కుటుంబాలను పరామర్శించిన ప్రణవ్



**ప్రజాపక్షం/జమ్మికుంటః** జమ్మికుంట మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షుడు వీరమనేని పరశురామ్ తల్లి లింగమ్మ ఇటీవల మరణించగా గంగ్రపల్లిలోని నివాసంలో హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జి ఒడితల ప్రణవ్ బాబు పరామర్శించారు. అనంతరం చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళలులర్పించి మృతికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో పొనగంటి మలయ్య, దేశిని కోటి, సుంకరి రమేష్, కార్యకర్తలున్నారు.

### నేడు శాత్రాజ్‌పల్లిలో భూభారతి

## రెవెన్యూ గ్రామసభ

**ప్రజాపక్షం/ముత్తారం:** పెద్దపల్లి జిల్లా ముత్తారం మండలంలోని పారుపల్లి గ్రామ పంచాయతీ శాత్రాజ్ పల్లిలోశుక్రవారం భూ భారతి రెవెన్యూ సదస్సు నిర్వహించనున్నట్లు తాసిల్దార్ మధుసూదన్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 9 గంటలకు నిర్వహించే భూభారత రెవెన్యూ సదస్సు కార్యక్రమానికి పాల్గొని తమకు ఉన్న సమస్యలపై దరఖాస్తులు చేసుకునే అవకాశాన్ని గ్రామస్తులు సద్వినియోగం చేసుకోవాలని తాసిల్దార్ ప్రకటన ద్వారా కోరారు.

12 జిడికె 05 : ఆయిల్‌పామ్ పంట సాగుపై రైతులకు అవగాహన కల్పిస్తున్న అధికారులు

## రైతులు ఆయిల్‌పామ్ పంట సాగుపై ఆసక్తి చూపాలి



**ప్రజాపక్షం/గోదావరిఖని:** ఏక పంట విధానానికి రైతులు స్వస్తి పలికి లాభదాయకమైన ఆయిల్ పామ్(నూనె గింజ) పంట సాగు వైపు రైతులు ఆసక్తి చూపాలని పెద్దపల్లి జిల్లా పాలకుర్తి మండల వ్యవసాయాధికారి బండి ప్రమోద్‌కుమార్ అన్నారు. గురువారం మండలంలోని ఈసాలతక్కళ్లపల్లి గ్రామంలో 10 ఎకరాల్లో ఆయిల్‌పామ్ మొక్కలను నాటారు. ఈ సందర్భంగా వ్యవసాయాధికారి మాట్లాడుతూ మూడేళ్ల కిందట సాగు చేసిన ఆయిల్‌పామ్ తోటలతో 30 ఏళ్ల వరకు లాభాలు గడించవచ్చాన్నారు. ఈ తోటలు వేసే వారికి ప్రభుత్వం భారీగా ప్రోత్సకాహాలను అందిస్తున్నట్లు తెలిపారు. ఈ ఆర్థిక సంవత్సరానికిగాను పెద్దపల్లి జిల్లాలో 2,500 ఎకరాల్లో ఆయిల్ పామ్ తోటలను పెంచాలనే లక్ష్యాన్ని ఉద్యానవనశాఖ చేపట్టిందని ఉద్యానవనశాఖ రామగుండం అధికారి ఎ.జ్యోతి తెలిపారు. ఈ సందర్భంగా అధికారులు మొక్కల పెంపకం, తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ప్రభుత్వ ప్రోత్సాహకాలు, దరఖాస్తు విధానం గురించి రైతులకు అవగాహన కల్పించారు. ఈకార్యక్రమంలో క్షేత్రాధికారి టి.ప్రశాంత్, డ్రిప్ కంపెనీ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

# క్యాన్సర్ ముందస్తు నిర్ధారణకు స్వీయపరీక్ష తప్పనిసరి

### జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి



**ప్రజాపక్షం/కరీంనగర్ ప్రతినిధిః** మహిళలు స్వీయ పరీక్ష ద్వారా రొమ్ము క్యాన్సర్‌ను ముందస్తుగా గుర్తించవచ్చని, తద్వారా ప్రాణాపాయ ముప్పు తగ్గించవచ్చని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. సనా చారిటబుల్ ట్రస్ట్, ఎంఎస్‌జే క్యాన్సర్ హాస్పిటల్ హైదరాబాద్ ఆద్వర్యంలో కరీంనగర్ పోలీస్ హెడ్ క్వార్టర్స్‌లో గురువారం పోలీస్,మున్సిపల్ మహిళా సిబ్బందికి ఉచిత క్యాన్సర్ నిర్ధారణ శిబిరం నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ మహిళ ఆరోగ్యంగా ఉంటేనే కుటుంబం, తద్వారా సమాజం ఆరోగ్యంగా ఉంటుందని అన్నారు. మహిళ తన ఆరోగ్యానికి ప్రాధాన్య తన ఇస్తూ తరచూ ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. క్యాన్సర్‌ను ముందస్తుగా గుర్తిస్తే ప్రాణాపాయం ముప్పు తగ్గించవచ్చని, అందువల్ల మహిళలు స్వీయ పరీక్ష చేసుకోవాలని తెలిపారు. అనుమానం ఉంటే వెంటనే వైద్యులను సంప్రదించాలన్నారు. శుక్రవాం సభ ద్వారా ఈ విషయం పట్ల అవగాహన కల్పిస్తున్నామని పేర్కొన్నారు. ఆరోగ్య మహిళ కార్యక్రమం ద్వారా ఉచిత వైద్య పరీక్షలు, క్యాన్సర్ స్క్రీనింగ్ చేస్తున్నామని తెలిపారు. మహిళలందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. పోలీస్ కమిషన్ గౌస్ ఆలం, మున్సిపల్ కమిషనర్ చాహత్ వాజ్‌పేయ్, సనా చారిటబుల్ ట్రస్ట్ స్థాపకులు సురభి సత్తయ్య, కోఆర్డినేటర్ సురభి నరసమ్మ, ఎంఎస్‌జే వైద్యులు డాక్టర్ ప్రణయ్, డాక్టర్ సుస్మితరెడ్డి లు పాల్గొన్నారు.

# పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలి

### జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి

**ప్రజాపక్షం/కరీంనగర్ ప్రతినిధిః** అన్ని సౌకర్యాలతో ఇంటికి సమీపంలో ఉండే ప్రభుత్వ పాఠశాలల్లో పిల్లలను చేర్పించాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి కోరారు. కరీంనగర్ రూరల్ మండలం మొగ్దుంపూర్‌లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పునఃప్రారంభం సందర్భంగా జిల్లా కలెక్టర్ హాజరై విధ్యార్థులకు యూనిఫాం, పాఠ్యపుస్తకాలు, నోట్ బుక్స్ పంపిణీ చేశారు. కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో వినూత్న రీతిలో ప్రైవేట్, ప్రభుత్వ భాగస్వామ్యంతో ప్రభుత్వ పాఠశాలల విధ్యార్థుల కోసం ఎన్నో కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని అన్నారు. డెడ్ ఎడ్, ఒలంపియాడ్, కంప్యూటర్ వంటి విభిన్న రంగాల్లో, క్రీడా పోటీల్లో శిక్షణ ఇస్తున్నామని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలకు అన్ని మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నామని అన్నారు. పుస్తకాలు, యూనిఫామ్ ఉచితంగా ఇస్తూ పైసా ఖర్చు లేకుండా చదువుకునే వెసులుబాటు ఉన్న ప్రభుత్వ పాఠశాలల్లో విధ్యార్థులను చేర్పించాలని తల్లిదండ్రులకు సూచించారు. బడిబాట కార్యక్రమంలో బాగంగా ఇంటింటిని సందర్శిస్తూ పిల్లలను ప్రభుత్వ పాఠశాలకు పంపేలా తల్లి దండ్రులను ప్రోత్సహించాలని ఉపాధ్యాయులకు సూచించారు. అనంతరం పాఠశాలలోని కంప్యూటర్ గదిని పరిశీలించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రాధానోపాధ్యాయురాలు బి.పద్మ పాల్గొన్నారు.

# నూతన ఒరవడికి శ్రీకారం చుట్టిన ఎమ్మెల్యే



**ప్రజాపక్షం/గంగాధరః** చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం వినూత్న వినూత్న ఆలోచనకు శ్రీకారం చుట్టారు. తన సొంత వాహనాన్ని బడిబాట విద్యావాహిని వాహనంగా మార్చాలని నిర్ణయించారు. బడిబాట కార్యక్రమంలో ఉపయోగించేలా చేశారు. గురువారం గంగాధర మండలం మల్లాపూర్‌లో నిర్వహించిన బడిబాట కార్యక్రమంలో వాహనాన్ని విద్యాశాఖ అధికారులకు అందజేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలోనే నాణ్యమైన విద్యను అందించడానికి సీఎం రేవంత్‌రెడ్డి ఆద్వర్యంలో ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. గతంలో ప్రభుత్వ పాఠశాలలను నిర్వీర్యం చేసి, ప్రైవేట్ పాఠశాలలకు విద్యార్థులను మళ్లించే విధంగా కుట్రలు జరిగాయన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక విద్యా వ్యవస్థను గాడిలో పెట్టేందుకు కృషి చేయడం జరుగుతుందన్నారు. ఎంఈవో ప్రభాకర్ రావు, స్కూల్ హెచ్ఎం అంజి రెడ్డి, సింగిల్ విండో చైర్మన్ వెలిచాల తిరుమల రావు, పార్టీ మండల అధ్యక్షుడు పురుమల్ల మనోహర్ , నాయకులు దుబ్బాసి బుచ్చన్న, పడితపల్లి కిషన్, కోల ప్రభాకర్, కొలిపాక స్వామి, సీనియర్ నాయకులు సత్తు కనకయ్య, గంగాధర సుదర్శన్, గునుకొండ బాబు, వేముల అంజి, కంకణాల రాజగోపాల్ రెడ్డి, గుజ్జుల బాపురెడ్డి, కర్ర బాపురెడ్డి, గరిగంటి కరుణాకర్, మంత్రి మహేందర్, పెంచాల చందు, పానుగంటి సత్యం, పాఠశాల ఉపాధ్యాయులు, గ్రామస్తులున్నారు.

# రోడ్డు ప్రమాదంలో దంపతులు మృతి



**ప్రజాపక్షం/శంకరపట్నంః** వీణవంక మండలం బొంతుపల్లి గ్రామానికి చెందిన భార్యభర్తలు ద్విచక్ర వాహనంపై కాచాపూర్ మీదుగా హుజురాబాద్ వెళ్తుండగా కాచాపూర్ ఎక్స్ రోడ్ ఆముదాలపల్లి వీణవంక రోడ్డు మూలమలుపు వద్ద గుర్తు తెలియని వాహనం ఢీ కొన్న ఘటనలో బార్య మృతి చెందగా భర్త పరిస్థితి విషమమైన సంఘటన చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాలు ప్రకారం బొంతుపల్లికి చెందిన తాటికొండ రామస్వామి తన బార్య తాడికొండ పుష్పలత ద్విచక్ర వాహనంపై బయలుదేరి హుజురాబాద్ హాస్పిటల్‌లో ఉన్న బంధువులను చూడడానికి వెళ్తున్నారు. ఈ క్రమంలో కాచాపూర్ ఎక్స్ రోడ్ ఆముదాలపల్లి రోడ్డు మూల మలుపు వద్ద ద్విచక్రవాహానాన్ని గుర్తు తెలియని వాహనం ఎదురుగా ఢీకొట్టింది. ఈ ఘటనలో పుష్పలత అక్కడికక్కడే మృతి చెందింది. రామస్వామికి తీవ్ర గాయాలు కాగా అక్కడే ఉన్న స్థానికులు 108కు సమాచారం ఇవ్వగా హుజురాబాద్ ప్రభుత్వ హాస్పిట్‌ల్‌కు తరలించారు. సమాచారం తెలుసుకున్న కేశవపట్నం ఎస్ఐ కొత్తపెల్లి రవి సంఘటన స్థలానికి చేరుకుని ప్రమాదంపై విచారణ చేపట్టారు. కాగా ఇదే స్థలంలో కాచాపూర్ గ్రామానికి చెందిన లింగంపల్లి సుధాకర్ రెడ్డి తన బార్య ద్విచక్ర వాహనంపై పొలం వద్దకు వెళ్తుండగా ఎదురుగా వచ్చిన వాహనం ఢీకొట్టడంతో సుధాకర్ రెడ్డిఅక్కడికక్కడే మృతి చెందాడు. ఈ ప్రమాదకరమైన మూలమలుపు వద్ద తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయి. ప్రమాదాల నివారణకు కాచాపూర్ ఎక్స్ రోడ్డుకు ఇరువైపులా వీణవంక, ఆముదాలపల్లి, కాచాపూర్ 3 రోడ్డులకు ఇరువైపులా స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేసి ప్రమాదాలు జరగకుండా చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## ఆదర్శంగా నిలిచిన ఉపాధ్యాయురాలు



**ప్రజాపక్షం/కొత్తపల్లిః** కరీంనగర్ రూరల్ మండలంలోని చెర్లబూత్కూర్‌లో యుపిఎస్ స్కూల్‌లో మ్యాథ్స్ సబ్జెక్ట్ బోధించే ఉపాధ్యాయురాలు స్రవంతి గ్రామస్తులకు, తోటి టీచర్లకు స్ఫూర్తిదాయకంగా ఉండాలనే ఉద్దేశ్యంతో తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలలో చేర్చారు. ఆరో తరగతి చదువుతున్న దాసరి అమూల్య, నాలుగో తరగతి చదువుతున్న దాసరి సాయిమోక్షిత్ ఎంఈవో ఆద్వర్యంలో ప్రధానాపాధ్యాయురాలు భారతిల సమక్షంలో చేర్పించారు. పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొని పిల్లలకు నూతన అడ్మిషన్ చేర్పించారు. తోటి ఉద్యోగులకు, గ్రామస్తులకు ఆదర్శంగా ఉండాలనే ఉద్దేశ్యంతో ప్రభుత్వ పాఠశాలలో తమ పిల్లలను చేర్పించినట్లు స్రవంతి తెలిపారు. ప్రైవేట్ పాఠశాలతో ధీటుగా ప్రభుత్వ పాఠశాలలో అన్ని వసతులతో చదువు బాగా నేర్పుతున్నారని చెప్పారు. తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించిన స్రవంతిని పలువురు అభినందించారు.

## ఇందిరమ్మ ఇండ్ల పట్టాలను అందజేసిన ప్రణవ్



**ప్రజాపక్షం/జమ్మికుంటః** కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో అర్హులైన ప్రతి లబ్దిదారులకు సంక్షేమ పథకాలు అందజేస్తామని హుజురాబాద్ కాంగ్రెస్ నియోజకవర్గ ఇంచార్జి వొడితెల ప్రణవ్ బాబు అన్నారు. పదేళ్ల నిరీక్షణ తర్వాత గ్రామాల్లో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు పట్టాలు అందజేసే కార్యక్రమానికి హాజరవడంతో లబ్దిదారులు సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారని పేర్కొన్నారు. జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని ఆబాది జమ్మికుంటలో గల 14 వ వార్డులో ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారులకు పట్టాలను అందజేశారు. ప్రజలు ప్రభుత్వం సూచించిన నియమాలు పాటిస్తూ ఇండ్ల నిర్మాణం చేపట్టాలన్నారు. జమ్మికుంట మండల కాంగ్రెస్ సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## విద్యుత్‌షాక్‌తో గొర్లు మృత్యువాత



**ప్రజాపక్షం/సుల్తానాబాద్ :** ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్ తో గొర్లు మృత్యువాత పడ్డ ఘటన సుల్తానాబాద్ మండలంలోని బొంతకుంటపల్లి గ్రామంలో చోటుచేసుకుంది. బొంతకుంటపల్లి గ్రామానికి చెందిన గొర్ల కాపరి గుండేటి కుమార్ గ్రామ శివారులో గొర్ల మందను మేపడానికి వెళ్లగా రెండు గోర్లు ట్రాన్స్ఫర్ వద్ద ప్రమాదవశాత్తు విద్యుత్ వైర్లు తగలడంతో విద్యుత్ షాక్ తో మృతి చెందడం జరిగిందని తెలిపారు. వాటి విలువ సుమారు 20వేల వరకు ఉంటుందని కుమార్ కన్నీరు మున్నీరుగా విలపించారు. విద్యుత్ అధికారుల నిర్లక్ష్యంతో ట్రాన్స్ఫారం చుట్టూ ఎలాంటి కంచ వేయకపోవడంతో మూగజీవాలు మృతి చెందడం జరిగిందని అన్నారు. ప్రభుత్వం ఆదుకొని నష్టపరిహారం చెల్లించాలని గుండేటి కుమార్ విద్యుత్ అధికారులను ప్రభుత్వాన్ని కోరారు.



గాలి దుమారానికి
రోడ్డుకు అడ్డంగా పడిన

## చెట్టును తొలగించండి

మున్సిపల్ కమిషనర్‌కు
విజ్ఞప్తి చేసిన సిపిఐ

**ప్రజాపక్షం/పెద్దపల్లి ప్రతినిధిః** రామగుండం నగర పాలక సంస్థ పరిధిలోని 9వ డివిజన్ జనగామ లోని రెమాండ్స్ టైలర్ సమీపంలో గత రెండు రోజుల క్రితం తీవ్ర గాలి దుమారానికి పెద్ద వేపచెట్టు రోడ్డు కు అడ్డంగా పడిపోయిందని, అకస్మాత్తుగా ఎవరైనా చూడకుండా ఈ రోడ్డు పై వాహనదారులు వెళితే రాత్రి పూట ప్రమాదాలకు గురయ్యే అవకాశం ఉందని, కనుక అట్టి చెట్టును సంబంధిత సిబ్బంది చే తొలిగించే విధంగా చర్యలు తీసుకోవాలని కార్పొరేషన్ కమిషనర్ గారి కి ఒక ప్రకటన లో సిపిఐ నగర కార్యవర్గ సభ్యులు తొడుపునూరి రమేశ్ కుమార్ కోరారు.

జూన్ చివరి నాటికి

## వి-హాబ్ భవనం పూర్తి చేయాలి

జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష



**ప్రజాపక్షం/పెద్దపల్లి రూరల్ :** జూన్ చివరి నాటికి మహిళలకు నైపుణ్య శిక్షణ అందించేందుకు వీహబ్ భవనం పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.గురువారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష పెద్దపల్లి మండలం రంగంపల్లిలోని వీహబ్, రాఘవపూర్ గ్రామంలోని మహిళా శక్తి భవనం నిర్మాణపనులను పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మహిళలను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం ప్రత్యేకంగా ఏర్పాటు చేస్తున్న వీహబ్ భవనం పనులు జూన్ చివరి నాటికి పూర్తి చేయాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. గ్రామీణ మహిళా శక్తి భవన నిర్మాణపనులు వేగవంతంచేయాలని, ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యం ప్రకారం నవంబర్ నాటికి మహిళా సంఘాలు సమావేశాలు నిర్వహించుకునేందుకు వీలుగా మహిళ శక్తి భవనం ప్రారంభించుకోవాలని, ఆ దిశగా ప్రణాళికబద్ధంగా పనులు వేగవంతం చేయాలని కలెక్టర్ తెలిపారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి ఎం.కాళిందిని, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## టియుడబ్ల్యుజె (ఐజెయు) అధ్యక్షుడి బరిలో వంశీ



మద్దతు ప్రకటించిన రామగిరి ప్రెస్ క్లబ్

**ప్రజాపక్షం/ముత్తారం/ రామగిరి:** పెద్దపల్లి జిల్లా జర్నలిస్ట్ యూనియన్ టియుడబ్ల్యుజె(ఐజెయు) అధ్యక్షుడి బరిలో గోదావరిఖని ప్రెస్ క్లబ్ అధ్యక్షులు మల్లోజుల వంశీ బరిలో నిలిచారు. ఈ మేరకు గురువారం సెంటినరీ కాలనీ లో రామగిరి ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో సమావేశం జరిగింది. గోదావరిఖని ప్రెస్ క్లబ్ సెక్రటరీ పందిళ్ళ శ్యామ్, జిల్లా ఉపాధ్యక్షులు పాలకుర్తి విజయ్, జిల్లా ఆర్గనైజ్ సెక్రటరీ కె.ఎస్.వాసు తో పాటు వంశీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వంశీ మాట్లాడుతూ తనను గెలిపిస్తే జర్నలిస్ట్ ల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. ఈ సందర్భంగా మెజారిటీ సభ్యులందరు వంశీ కి మద్దతు ప్రకటించారు. ఆదివారం జరిగే ఎన్నికల్లో వంశీనే గెలిపించాలని ఏకగ్రీవంగా తీర్మానించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రెస్ క్లబ్ బాధ్యులు పీవీ.రావు, బుర్ర తిరుపతి గౌడ్, పొన్నం శ్రీనివాస్, జ్యోతుల ప్రవీణ్, కాపర్తి వెంకటేష్, పెరబోయిన రవీందర్, చిందం రమేష్, మల్యాల రమేష్, సూత్రం శ్రీధర్, చింతం కిరణ్, చిలుక సురేష్, పోలు మధుకర్, ఊట్ల తిరుపతి రెడ్డి, బర్ల వెంకటేష్, కాపర్తి అభిలాష్, గాజుల రఘుపతి, ఏకు రవీంద్ర, సిద్ధం ప్రదీప్, దాసరి భరత్, జి.కె.రాజు, నాంసాని సందీప్, బొల్లపెల్లి సాయి కుమార్, దొంతుల మణికంఠ, పానుగంటి సంజీవ్, తదితరులు పాల్గొన్నారు.

### విద్యుత్ సమస్యలు తెలుసుకునేందుకే

## విద్యుత్‌శాఖ రైతు పొలం బాట

**ప్రజాపక్షం/ముత్తారం :** విద్యుత్ శాఖ రైతు పొలం బాట కార్యక్రమం ద్వారా రైతుల సమస్యలను తెలుసుకోవడానికి, పరిష్కరించడానికి వ్యవసాయ క్షేత్రాలకు గురువారం విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో రైతు పొలం బాట కార్యక్రమం నిర్వహించారు .ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ ఏఈ సంతోష్ రెడ్డి, విద్యుత్తు సిబ్బంది రైతుల దగ్గరకు వెళ్లి వారి విద్యుత్ పొదుపు, కెపాసిటర్ల అమర్చడం, ప్రమాదాల బారిన పడకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి అవగాహన కల్పించారు. ముత్తారం మండల కేంద్రంలో విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో రైతు పొలం బాట కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యుత్ శాఖ ఏఈఈ సంతోష రెడ్డి మాట్లాడుతూ రైతులు నాణ్యమైన విద్యుత్ కోసం కెపాసిటర్లను అలాగే ఐ.ఎస్.ఐకి సంబంధించిన మోటార్లను ఉపయోగించాలని అన్నారు. వర్షాకాలం సీజన్లో విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ దగ్గర అలాగే విద్యుత్ స్టాటర్ల దగ్గర జాగ్రత్త వహించాలని ఏదైనా సమస్య వస్తే వెంటనే




విద్యుత్ అధికారులకు సమాచారం అందించాలని ఆయన తెలిపారు. సకాలంలో విద్యుత్ బిల్లులు చెల్లించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ సుధాటి రవీందర్ రావు,రైతులు సంపత్ రావు,రాజమల్లు,రమేష్, రాజేశం,శ్రీనివాస్ రెడ్డి, సురేందర్ రెడ్డి,శ్రీనివాస్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## అమ్మమాట.. అంగన్‌వాడి బాట..!

ఇంటింటా ప్రచారం, ర్యాలీ

**ప్రజాపక్షం/గోదావరిఖని:** పెద్దపల్లి జిల్లా అంతర్గాం మండలం మూర్మూర్ గ్రామంలో ప్రభుత్వం ప్రవేశపెట్టిన అమ్మ మాటఅంగన్‌వాడి బడిబాట కార్యక్రమాన్ని ఐసీడీఎస్ రామగుండం ప్రాజెక్టు పర్యవేక్షణాధికారి అంజలి, ఉపాధ్యాయురాలు పెండ్యాల విమల ఆధ్వర్యంలో గురువారం నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి ప్రచారం చేశారు. మూడేళ్లలోపు ఉన్న పిల్లలను అంగన్వాడి పాఠశాలలో చేర్పించాలని కోరుతూ గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. అంగన్వాడి పాఠశాల ప్రాధాన్యత గురించి తల్లిదండ్రులకు వివరించారు. బాలబడిలో ఆటపాటలతో ఆంగ్ల మాధ్యమంలో విద్యా బోధన చేస్తున్నామని పిల్లలను పాఠశాలలకు



పంపించాలని కోరారు. ఈ సందర్భంగా పూర్వ ప్రాథమిక విద్యార్థుల తల్లులు గుండ సంధ్యారాణి, సురమల్ల అనూషలను శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ఎస్.కమల, అంగన్వాడి టీచర్లు డి.భారతి, కమ్మల గాయత్రి, ఈ.కవితారాణి, ఆశ వర్కర్లు జ్యోతి, స్రవంతి, శజరీష, పుష్ప, కమిటి సభ్యులు ఆర్.లావణ్య, శారద, జ్యోతి, స్వాతిలు పాల్గొన్నారు.

## 14న హైదరాబాద్‌లో ఓబీసీ పోరుబాట పుస్తకావిష్కరణ

**ప్రజాపక్షం/ పెద్దపల్లి రూరల్ :** ప్రముఖ ఐఏఎస్, మధ్యప్రదేశ్ ప్రిన్సిపల్ సెక్రటరీ పరికిపండ్ల నరహరి, హై కోర్టు న్యాయవాది పృధ్వీరాజ్ సింగ్ సంయుక్తంగా రచించిన ఓబీసీల పోరుబాట పుస్తక ఆవిష్కరణ ఈనెల 14 న హైదరాబాద్ సురవరం ప్రతాపరెడ్డి తెలుగు యూనివర్సిటీ(పొట్టి శ్రీరాములు యూనివర్సిటీ)లో నిర్వహించనున్నట్లు బీసీ సంఘం రాష్ట్ర నాయకులు మల్క రామస్వామి, పెద్దపల్లి మాజీ మున్సిపల్ ఛైర్మన్ ఎల్.రాజయ్య తెలిపారు. పెద్దపల్లి ప్రెస్ క్లబ్ లో గురువారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ బ్రిటిష్ కాలం నుండి బీసీలకు, కులవృతులపై జరిగిన సామాజిక దాడి, ఆర్థిక దోపిడి, కాకా కలేల్కర్ కమీషన్ నుండి మండల్ కమీషన్, న్యాయమూర్తి రోహిణి కమిషన్ వరకు జరిగిన పరిణామాలను పుస్తకంలో పొందుపరిచారని తెలిపారు. పుస్తక ఆవిష్కరణ సదస్సుకు పార్టీలకు అతీతంగా ఓబీసీ మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్సీలు, కార్పొరేషన్ల ప్రతినిధులు, మేధావులు, అన్ని వర్గాల వారు హాజరవుతున్నారని చెప్పారు. బీసీలను చైతన్య పరిచి సామాజికంగా, ఆర్థికంగా, రాజకీయంగా ముందుకు తీసుకెళ్లాలనే ఉద్దేశంతో ముద్రించిన పుస్తక ఆవిష్కరణకు రాష్ట్రం నలు మూలల నుండి కులాలకు, పార్టీలకు అతీతంగా ఓబీసీలు పెద్ద సంఖ్యలో వచ్చి విజయవంతం చేయాలని కోరారు. అనంతరం సదస్సు కరపత్రాలు ఆవిష్కరించారు. సమావేశంలో ఆలయ ఫౌండేషన్ ఇంచార్జి పరికిపండ్ల రాము, ఓబీసీ నాయకులు అనుమాల అనిల్, మేడవేన రవితేజ, అనుమాల అరుణ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.



## చెడు అలవాట్లకు దూరంగా ఉండాలి



**ప్రజాపక్షం/గోదావరిఖని :** ప్రతిఒక్కరూ ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని, క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు చేసుకోవాలని గోదావరిఖని ఏసీపీ ఎం.రమేష్ ప్రజలకు సూచించారు. గురువారం గోదావరిఖని ఒకటో పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలోని 13వ డివిజన్ విఠల్‌నగర్‌లో రోహిణి ఫౌండేషన్ సహకారంతో పోలీసుల ఆధ్వర్యంలో ఉచిత మెడికల్ క్యాంపు నిర్వహించారు. ఏసీపీతోపాటు సీఐ ఇంద్రసేనారెడ్డి క్యాంపును సందర్శించి ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. పలువురికి ఆరోగ్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. ఆరోగ్య సమస్యలు ఉన్న వారిని పెద్దపల్లి ప్రభుత్వ ఆస్పత్రికి వెళ్లాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్.ఐ. రమేష్, వైద్యులు నితిన్, అఖిల, ధనుంజయ్, అరుణ్, అఖిల, సహాయకుడు శివ, చుక్కల శ్రీనివాస్, కె.ఓదేలు, మల్లయ్య, రవి, రామ్‌కుమార్, అశోక్‌లు పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధులపట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

బోయిన్‌పేట్ మాజీ కౌన్సిలర్ కాయితి సమ్మయ్య



**ప్రజాపక్షం/ముత్తారం/మంథని:** వర్షాకాలం నేపథ్యంలో డెంగ్యూ, మలేరియా తోపాటు సీజనల్ వ్యాధులు ప్రభలే ప్రమాదం ఉన్నందున ప్రజలు తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకొని వ్యాధుల బారిన పడకుండా అప్రమత్తంగా ఉండాలని బోయిన్ పేట్ తాజా మాజీ కౌన్సిలర్ కాయితి సమ్మయ్య కోరారు. ఈ సందర్భంగా మంథని మున్సిపాలిటీ పరిధిలోని బోయిన్ పేట్ లో గురువారం హెల్త్ సబ్ సెంటర్ పరిధి లోని ప్రతి ఇంటికి ఓఆర్ఎస్ ప్యాకెట్లు,మందులను పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగింది ఈ సందర్భంగా మాట్లాడుతూ సమ్మయ్య మాట్లాడుతూ వర్షాకాలం సీజన్ ప్రారంభం అయిన దృశ్య ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సిబ్బందితోపాటు గ్రామస్తులున్నారు.

## సాంఘిక సంక్షేమ వసతిగృహాలను మెరుగుపరచాలి

ఎఐఎస్ఎఫ్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంటు ఆజాద్



**ప్రజాపక్షం/పెద్దపల్లి రూరల్ :** నేటి నుండి 20వ తేది వరకు విద్యా సంవత్సరం ప్రారంభం కానున్న నేపథ్యంలో జిల్లావ్యాప్తంగా ఉన్న సాంఘీక సంక్షేమ వసతి గృహాల్లో మౌలిక సదుపాయాలు కల్పించాలని, గత ఎడాది మాదిరి ఫుడ్ పాయిజన్ లాంటివి కాకుండా అధికారులు చొరవ తీసుకోవాలని ఆజాద్ ప్రభుత్వాన్ని కోరారు.అదే విధంగా మెస్ మెను కచ్చితంగా అమలు చెయ్యాలని, సాంఘీక సంక్షేమ హాస్టల్‌లో S.T విద్యార్థులకు మరిన్నిసీట్లు కేటాయించాలని, వెనుకబడినకులాల విద్యార్థులపై ప్రభుత్వం ప్రత్యేక చొరవ తీసుకుని వారి ఉన్నత విద్యకు దోహదపడాలని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## ఆటో బోల్తా, ఒకరి మృతి... నలుగురికి గాయాలు

**ప్రజాపక్షం/దిలావర్పూర్:** దిలావర్పూర్ మండలంలోని కాల్వ గ్రామ శివారులో జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి చెందగా,నలుగురు తీవ్రంగా గాయపడ్డారు. వివరాల్లోకి వెళ్తే.. ధోనిగామ గ్రామానికి చెందిన శ్రావణ్ (తండి. సాయినాథ్) తన ఆటోలో నిర్మల్ నుండి తాండ్ర గ్రామానికి ప్రయాణికులతో వెళ్తున్నాడు.కాల్వ గ్రామ శివారు వద్దకు చేరుకోగానే,అతివేగంగా, అజాగ్రత్తగా ఆటోను నడుపుతూ అదుపు తప్పి బోల్తా కొట్టాడు. ఈ ప్రమాదంలో తాండ్ర గ్రామానికి చెందిన ఆశన్న(50) తలకు బలమైన గాయం కావడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. ఆటోలోని మిగతా నలుగురు ప్రయాణికులకు కూడా గాయాలయ్యాయి.సమాచారం అందుకున్న దిలావర్పూర్ ఎస్ఐ పి.రవీందర్ సంఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని సమీక్షించారు.ఆటో డ్రైవర్ శ్రావణ్పై కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించినట్లు ఎస్ఐ తెలిపారు.క్షతగాత్రులను చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించారు.

## జాకోరాలో టీబీ ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమం



**ప్రజాపక్షం/బోధన్:** నిజామాబాద్ జిల్లా వర్ని మండలం జాకోరా గ్రామంలో గురువారం టీబీ ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా ఇంటెన్సిఫైడ్ టీబీ స్క్రీనింగ్, హెచ్.ఐ.వీ స్క్రీనింగ్ నిర్వహించారు. 45 కఫం నమూనాలు సేకరించారు. 12 మందికి ఛాతి ఎక్స్రే కోసం బోధన్ జిల్లా ఆస్పత్రికి రిఫర్ చేశారు. ఈ కార్యక్రమంలో పల్లె దవాఖాన వైద్యులు సుధాకర్, ఆండ్రూస్, టీబీ సూపర్ వైజర్ అర్షద్, సూపర్ వైజర్ సాయమ్మ, మేరి, ఏఎన్ఎం జ్యోతి, ఆశాలు, మొబైల్ ఐసిటిసి బృందం సభ్యులు పాల్గొన్నారు.

## మోర్తాడ్లో పాఠ్య పుస్తకాల పంపిణీ

**ప్రజాపక్షం/మోర్తాడ్:** 20252026 విద్య సంవత్సరం ప్రారంభం అవుతున్న సందర్భంగా నిజామాబాద్ జిల్లా మోర్తాడ్ మండల కేంద్రంలోని పాఠశాల విద్యార్థులకు పాఠ్య పుస్తకాలను గురువారం పంపిణీ చేశామని మోర్తాడ్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు ప్రభాకర్ తెలిపారు. ఈ సందర్భంగా ప్రభాకర్ మాట్లాడుతూ.. మోర్తాడ్ మండల పరిషత్ బాలికల ప్రాథమిక పాఠశాల, మోర్తాడ్ లోని గర్ల్స్ హై స్కూల్ విద్యార్థులకు పాఠ్య పుస్తకాలను ఉచితంగా పంపిణీ చేశామన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు బాలరాజు, రమణ చారి, సాగర్, నరసింహా మూర్తి పాల్గొన్నారు.

## విద్యార్థులకు ఉచిత యూనిఫారంలు, పుస్తకాల పంపిణీ

### పిల్లలను ప్రభుత్వ పాఠశాలకు పంపించాలని తల్లిదండ్రులకు ఉద్బోధ



**ప్రజాపక్షం/నిర్మల్ రూరల్ :** పాఠశాలల పునఃప్రారంభం నేపథ్యంలో జిల్లా విద్యాశాఖాధికారి పి.రామారావు గురువారం ఉదయం తల్వేద మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను సందర్శించారు.ఈ సందర్భంగా ఆయన పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు ఉచిత యూనిఫాంలు, పాఠ్యపుస్తకాలు, వర్క్బుక్స్ను పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రతి రోజు స్కూల్కి పంపిస్తూ, వారి విద్యపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని అన్నారు. విద్యే పిల్లల భవిష్యత్తుకు బాట అని పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో తెలంగాణ ప్రభుత్వం అందిస్తున్న అన్ని వసతులు ఉచితంగా లభిస్తున్నాయని చెప్పారు. విద్యార్థులకు ఉచితపాఠ్యపుస్తకాలు, యూనిఫాం, వర్క్ బుక్స్ మాత్రమేకాకుండా మధ్యాహ్న భోజన పథకం కూడా అమలులో ఉందన్నారు. అంతేకాక విద్యా విధానాన్ని ఆధునికీకరించేందుకు ప్రభుత్వం ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఆధారిత బోధనను ప్రభుత్వ పాఠశాలల్లో ప్రవేశపెట్టిందని చెప్పారు. గ్రీష్మకాల విరామం అనంతరం పాఠశాలలు తిరిగి తెరుచుకునేలోగా పాఠశాల భవనాలకు మరమ్మతులు చేయించడంతో పాటు కలర్లు వేయడం జరిగిందన్నారు.అలాగే పరిశుభ్రత కార్యక్రమాలు పూర్తి చేసుకోవడం జరిగిందన్నారు. మౌలిక వసతుల కల్పన సైతం పూర్తయిందని తెలియజేశారు. విద్యార్థులకు హాయిగా చదవగల పరిసరాలను ఏర్పాటు చేయడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. తమ పిల్లల ఉజ్వల భవిష్యత్తు కోసం ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని సూచించారు. ఉచిత విద్యతోపాటు పిల్లల సమగ్ర అభివృద్ధికి అవసరమైన అన్ని వసతులు అందిస్తున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో ఎస్.ఓ.లింబాద్రి, ఎన్.టి. బుక్స్ మేనేజర్ భానుమూర్తి ఉపాధ్యాయులు షేక్ షబ్బీర్ అలీ, తిరుపతి, అంగన్వాడీ ఉపాధ్యాయురాలు రాజమణి, తల్లిదండ్రులు, స్థానిక ప్రముఖులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## కుర్నాపల్లి రెవెన్యూ సదస్సులో 144 దరఖాస్తుల స్వీకరణ




**ప్రజాపక్షం/ఎడపల్లి:** నిజామాబాద్ జిల్లా ఎడపల్లి మండలంలోని కుర్నాపల్లి గ్రామంలో పదవ రోజు గురువారం నిర్వహించిన రెవెన్యూ సదస్సు ప్రజల నుంచి విశేష స్పందన లభించింది. తహసీల్దార్, రెవెన్యూ సిబ్బంది ఈ సదస్సులో మొత్తం 144దరఖాస్తులను స్వీకరించారు. భూసమస్యలు, పట్టా మార్పిడులు, ధ్రువ పత్రాల జారీ వంటి వివిధ రెవెన్యూ సంబంధిత అంశాలపై ప్రజలు తమ దరఖాస్తులను సమర్పించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ.. ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన అవసరం లేకుండా, గ్రామాల్లోనే రెవెన్యూ సదస్సులు నిర్వహించడం ద్వారా నేరుగా సమస్యలను తెలుసుకొని పరిష్కరించేందుకు ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని చేపట్టిందని తెలిపారు. ఇప్పటి వరకు మండలంలో వివిధ గ్రామాల్లో నిర్వహించిన రెవెన్యూ సదస్సుల్లో మొత్తం 426దరఖాస్తులు అందాయని తహసీల్దార్ దత్తాత్రి తెలిపారు. స్వీకరించిన దరఖాస్తులను క్షుణంగా పరిశీలించి, అర్హులైన ప్రతి ఒక్కరికీ న్యాయం జరిగేలా చూస్తామని హామీ ఇచ్చారు. ఈ సదస్సులో గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. ప్రజల సమస్యలను తక్షణమే పరిష్కరించడానికి ఈ సదస్సులు ఎంతగానో ఉపయోగపడతాయని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ ఇన్స్పెక్టర్, వీఆర్వోలు, ఇతర రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## రామగుండం బల్దియాలో తీరనున్న కోతుల బెడద

### కోతులు కనిపిస్తే కాల్సెంటర్కు ఫిర్యాదు చేయండి



**ప్రజాపక్షం/గోదావరిఖని :** రామగుండం నగరపాలక సంస్థ పరిధిలో ఎట్టకేలకు కోతుల బెడద తీరనున్నది. కోతుల కారణంగా తాము అనేక ఇబ్బందులకు గురవుతున్నామని ప్రజలు ఫిర్యాదులు చేసిన నేపథ్యంలో పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష కోతుల సమస్యను తీర్చేందుకు నిర్ణయించారు. ఈ మేరకు రూ.10 లక్షల వ్యయంతో కోతులను పట్టుకొని దూరంగా ఉన్న అడవులలో వదిలివేసేందుకు టెండర్లు పిలిచారు. టెండర్ దక్కించుకున్న ఏజెన్సీ వ్యక్తులు బుధ, గురువారాల్లో రామగుండం రైల్వేస్టేషన్తోపాటు పరిసరాల్లో ఉన్న కోతులను పట్టుకొని పంజరాల్లో వేశారు. వీటిని వాహనాల్లో దూరంగా తరలించి అడవులలో వదిలిపెట్టారు. నగరంలో అన్నిచోట్ల కోతులను పట్టిస్తున్నామని ఈ.ఈ. రామన్ తెలిపారు. ఎక్కడైన ఇంకా కోతుల బెడద ఉంటే నగరపాలక సంస్థ కాల్ సెంటర్ నంబరు 9603666444 కు ఫోన్ చేసి ఫిర్యాదు చేయాలని ఆయన సూచించారు.

## రామగుండం నగరంలో 'వందరోజుల' పనులు!



**ప్రజాపక్షం/గోదావరిఖని :** వంద రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా రామగుండం నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో గురువారం పలు కార్యక్రమాలు నిర్వహించారు. 26, 28, 33వ డివిజన్లతోపాటు ఇతర డివిజన్లలోని ప్రధాన మురుగునీటి కాలువల్లో పూడికతీత పనులు చేపట్టారు. రోడ్లపై ఏర్పడిన గుంతలను పూడ్చారు. అశోక్నగర్ వాటర్ ట్యాంక్ ఏరియాలో తాగునీటి స్వచ్ఛతకై క్లోరిన్ పరీక్షలు నిర్వహించారు. ఇంటింటి నుంచి చెత్త సేకరణ, తడి చెత్త, పొడి చెత్త వేర్వేరుగా విభజించి ఇవ్వడం, రీసైక్లింగ్, ప్లాస్టిక్ నిషేధం, కుక్క కాటు బారిన పడకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి ప్రజలకు అవగాహన కల్పించారు. ఎఫ్సిఐ రోడ్డులో వీధి వ్యాపారులకు పీఎం స్వనిధి పథకంపై అవగాహన కల్పించారు. లబ్ధిదారులకు ప్రధాన మంత్రి జీవన జ్యోతి బీమా యోజన, సురక్ష బీమా యోజన ఇన్సురెన్స్ బాండ్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటి కమిషనర్ నాయిని వెంకటస్వామి, ఈఈ పివి.రామన్, డీఈలు షాబాజ్, జమీల్, ఎఈ తేజస్విని, సానిటరీ ఇన్స్పెక్టర్లు నాగభూషణం, కుమారస్వామి, కిరణ్, మెప్మా సీఓలు ఊర్మిళ, శమంత, జూనియర్ అసిస్టెంటు సరిత, ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ మధుకర్, ఎంఐఎస్ ఆపరేటర్ శ్రీకాంత్, యుబిఐ బ్యాంక్ మేనేజర్ భీమేష్లు పాల్గొన్నారు.

## పిసిసి ప్రధాన కార్యదర్శి ఎంబడి రాజేశ్వర్ను ఘనంగా సన్మానించిన కాంగ్రెస్ నాయకులు



**ప్రజాపక్షం/నిర్మల్టౌన్ :** తెలంగాణ రాష్ట్ర ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శిగా నూతనంగా నియామకం అయిన ఎంబడి రాజేశ్వర్ ను గురువారం రోజున నిర్మల్ పట్టణంలోని ఆర్అండ్బి అతిథిగృహంలో నిర్మల్ కాంగ్రెస్ నాయకులు శాలువతో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఒడనల రాజేశ్వర్ వాజిద్ హైమద్ఖాన్, అయ్యన్న పోశెట్టి గంజల్. మోయినోద్దీన్లు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి కోసం దశాబ్దాలు గా పనిచేసిన సీనియర్ నాయకుడి కి అరుదైన గౌరవం దక్కింద అని అన్నారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి, పిసిసి అధ్యక్షుడు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ కి వారి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మొయినుద్దీన్ ఆరె.చిరంజీవి సుంకరి, భూమేష్ తదితరులు పాల్గొన్నారు.

## మూడు సంవత్సరాలు నిండిన పిల్లల్ని అంగన్వాడీలో చేర్పించండి



**ప్రజాపక్షం/లోకేశ్వరం :** మూడు సంవత్సరాలు వయసు కలిగిన పిల్లల్ని అంగన్వాడి పాఠశాలకు తమ పిల్లల్ని పంపాలని తెలియజేశారు.అంగన్వాడి ఉపాధ్యాయులు మాట్లాడుతూ విద్యార్థి దశ కు ముందు పిల్లలు అంగన్వాడీ పాఠశాలలో తమ పిల్లల్ని తీర్చిదిద్ది అక్షరాలను ఓనమాలు నేర్పడం జరుగుతుందని అంగన్వాడీ పాఠశాలలోని తమ పిల్లల భవిష్యత్తు ప్రారంభమవుతుందని అందుకని తమ పిల్లల్ని అంగన్వాడీ పాఠశాలలో చేర్పించాలని విద్యాభ్యాసంతో పాటు క్రీడలు పౌష్టిక ఆహారం అందజేయడం జరుగుతుందని మూడు సంవత్సరాలు నిండిన తమ పిల్లల్ని చేర్పించాలని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల హెడ్మాస్టర్ రాజేశ్వర్ హై స్కూల్ హెడ్మాస్టర్ రాజేశ్వర్ నాయకులు మాజీ సర్పంచ్ ముత్త గౌడ్ బిజెపి నాయకులు సరస్వతి బి.ఆర్.ఎస్ నాయకులు అనిల్ అంగన్వాడీ సిబ్బంది పద్మజ వాణి శోభ,శిరీష ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

## మంత్రాలు చేస్తున్నాడని ఒకరి హత్య



**ప్రజాపక్షం/లోకేశ్వరం:** ఉదయం 11.30 గంటల ప్రాంతంలో గడ్డం పోసులు(64) అనే తను ఇంటి నుండి పోలానికి వెళ్తున్న దగా నగర్ లోని బస్టాండు వద్ద అదే గ్రామానికి చెందిన గడ్డం గంగాధర్,గడ్డం సాయిలు ఇద్దరు కలిసి సంవత్సరం క్రితం తన 17 నెలల కూతురు అదేవిధంగా యొక్క రెండు ఆవులు చనిపోయినాయని అదేవిధంగా గత కొన్ని సంవత్సరాల నుండి తన తల్లి లక్ష్మి అనారోగ్యంతో బాధపడుతుందని వీటన్నిటికీ గడ్డం పోసులు చేతబడి చేయడమే కారణమని భావించి ఇద్దరు కలిసి గడ్డం పోసుల్ని నగర్ బస్టాండ్ దగ్గర కాపు కాచి తనతో తెచ్చుకున్న సిమెంట్ ఇటుకతో తలపై కొట్టి హత్య చేశారు.ఇట్టి విషయమై మృతుని యొక్క కొడుకు గడ్డం సాయన్న ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు ప్రారంభించనైనది ఇట్టి ఒక సంఘటన స్థలాన్ని బైంసా ఏఎస్పీ అవినాష్ కుమార్ సీఐ మల్లేష్,ఎస్సై అశోక్ సంఘటనా స్థలాన్ని చేరుకొని కేసు దర్యాప్తు చేపడతామని తెలియజేశారు.

## రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలి: తహసీల్దార్

**ప్రజాపక్షం/భీమ్‌గల్:** భూ సమస్యల పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం చెపడుతున్న రెవెన్యూ సదస్సులను రైతులందరు సద్వినియోగం చేసుకోవాలని తాసిల్ధార్ షబ్బీర్ కోరారు.గురువారం నాడు మండలంలోని పూరాణీపేట్లో నిర్వహించిన సదస్సులో ఆయన సిబ్బదితో కలిసి పాల్గోన్నారు.ఈ సందర్భంగా అక్కడకు వచ్చిన రైతుల నుండి వినతులను స్వీకరించారు.వాటిని ఆన్‌లైన్ చేసి రశీదును వారికి అందజేస్తున్నారు. భూ సమస్యల పరిష్కారం లబిస్తుందని కాంగ్రెస్ నాయకుడు డైడి సురేష్ అన్నారు. ఆధిక సంఖ్యలో పాల్గోన్నారు.

## ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులు వేగవంతం చేయాలి

### కార్పొరేషన్ ఛైర్మన్ కాసుల బాలరాజు

**ప్రజాపక్షం/బాన్సువాడ:** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులు వేగవంతం చేయాలని రాష్ట్ర ఆగ్రో ఇండస్ట్రీస్ కార్పొరేషన్ ఛైర్మన్ కాసుల బాలరాజు అన్నారు. గురువారం బాన్సువాడ మునిసిపల్ కార్యాలయంలో వార్డు అధికారులు ఇందిరమ్మ కమిటి సభ్యులతో పట్టణ అబివృద్ధి ఇందిరమ్మ ఇండ్లపై సమీక్ష సమావేశం నిర్వహించారు. రాష్ట ప్రభుత్వం నిరుపేదల సొంతింటి కల నిజం చేసేందుకు ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని ప్రవేశపెట్టడం జరిగిందని, ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారులు నిర్మాణ పనులను వేగవంతం చేసేలా వార్డు అధికారులు, కమిటి సభ్యులు కృషి చేయాలన్నారు. వర్షాకాలం పట్టణంలో డ్రైనేజీ వ్యవస్త మెరుగుపరిచేలా కృషి చేయాలని, పట్టణ ప్రజలు తమ ఇంటి పరిసరాల్లో ఎక్కడపడితే అక్కడ చెత్త పారవేయకుండా మునిసిపాలిటి చ్తె బండిలోనే చెత్తను వేసి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకొని స్వచ్ఛ బాన్సువాడగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరు కృసి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ కమిషనర్ శ్రీహరి రాజు, మునిసిపల్ మేనేజర్ మల్లికార్జున్, మాజీ మునిసిపల్ ఛైర్మన్ జంగం గంగాధర్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు మాసాని శేఖర్ రెడ్డి, మాజీ మార్కెట్ కమిటి ఛైర్మన్ నార్ల సురేష్ గుప్తా, నాయకులు సాహెబ్, మన్నన్, నార్ల రవీం దర్, మల్లికార్జున అప్ప, వార్డు అధికారులు, ఇందిరమ్మ కమిటి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## అంగన్‌వాడిలలో చిన్నారులు, గర్భిణీలకు పౌష్టికాహారం

**ప్రజాపక్షం/బాన్సువాడ:** బాన్సువాడ మండలంలోని ఇబ్రహీంపేట్ గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అంగన్‌వాడిలను బలోపేతం చేయడానికి అమ్మ మాట అంగన్‌వాడి బాట కార్యక్రమంలో భాగంగా అంగన్‌వాడి టీచర్లు చిన్నారులతో కలిసి ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మూడు సంవత్సరాలు పైబడిన వారిని అంగన్‌వాడి కేంద్రాల్లో చేర్పించాలని ఐదు సంవత్సరాలు పైబడిన వారిని ప్రాథమిక పాఠశాలలో తమ చిన్నారులను చేర్పించాలని ప్రజలకు అవగాహన కల్పించారు.

## పారిశుధ్యంపై అవగాహన ఉంటే సీజనల్ వ్యాధుల బారిన పడకుండా ఉండవచ్చు



**ప్రజాపక్షం / నిజామాబాద్ అర్బన్ :** పారిశుద్యంపై అవగాహన కలిగి ఉంటే ప్రజలు సీజనల్ వ్యాధుల బారినపడకుండా ఉండవచ్చని నిజామాబాద్ మునిసిపల్ కమిషనర్ దిలీప్ కుమార్ అన్నారు. గురువారం వందరోజుల పారిశుద్య ప్లాన్‌లో భాగంగా 11వ రోజు నగరంలోని గౌతంనగర్, అర్బన్ హెల్త్ సెంటర్, వినాయక్ నగర్ ప్రాంతాల్లో పారిశుద్య కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వినాయక్‌నగర్‌లో తడిచెత్త, పొడిచెత్తలను వేరుచేసి ఇవ్వడం వలన, ప్రత్యేకంగా వర్షాలు కురుస్తున్న ఈ సమయంలో నివాస ప్రాంతాల్లో లార్వాలు, దోమలు, ఈగలు వల్ల సంక్రమించే వ్యాధుల బారిన పడకుండా ప్రజలకు అవగాహన కల్పించడం, మంచినీరు కలుషితమయ్యే అవకాశం ఉన్నందున ఎప్పటికప్పుడు తమ ఇండ్లలోని చెత్తను తడి, పొడి గా వేరుచేసి ఇవ్వడం వల్ల ప్రజా ఆరోగ్యానికి మేలు చేసిన వారమవుతామని, వర్షాకాలంలో సంక్రమించే అనేక వ్యాధుల పట్ల ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయా కాలనీల్లో రోడ్లు ఊడ్చటం క్లీన్ డ్రైవ్ నిర్వహించి కాలువలో బ్లీచింగ్, ఆంటీ లార్వాలను వదలటం తదితర పనులు చేయించారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ కార్పొరేషన్ సానిటరి ఇన్స్‌పెక్టర్, పారిశుద్య కార్మికులు, సిబ్బంది పాల్గొన్నారు.

## పాఠశాల విద్యార్థులకు ఏకరూప దుస్తుల పంపిణీ

**ప్రజాపక్షం/భీమ్‌గల్:** ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వం ఉచితంగా ఏకరూప దుస్తులను మహిళ సంఘాల ద్వారా తయారు చేయించి పంపిణీ చేయడం జరుగుతుందని ఎంపిడివో సంతోష్‌కుమార అన్నారు. గురువారం నాడు ఆయం మండలంలోని మెండోరాలో ఎంఈవో స్వామి,కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి కుంట రమేష్‌తో కలిసి విద్యార్థులకు దుస్తులను పంపిణీ చేశారు. ఈ సందర్భగా ఆయన మాట్లాడుతు రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయడానికి అనేక పథకాలను అందజేస్తుందని, మధ్యాహ్న భోజనం, ఉచిత పాఠ్యపుస్తకాలు, దుస్తులు పంపిణీ అన్నారు. అనంతరం కుంట రమేష్ మాట్లాడుతూ కాంగ్రెస్ సర్కారు వచ్చిన తరువాత మహిళ సంఘాల బలోపేతానికి అనేక పథకాలను అమలు చేస్తుందన్నారు. ఇందులో బాగంగానే ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి రుణాలను కూడా ఇవ్వడం జరుగుతందన్నారు.గ్రామానికి చెందిన ఇద్దరు లబ్ధిదారులకు యాభై వేల రూపాయల చెక్కులను వారు అందజేశారు. ఐకెపి ఎపిఎం రవీంధర్ మాట్లాడుతు ఈ సంవత్సరం మహిళ సంఘాల ద్వారా ఏకరూప దుస్తులు కుట్టించడం ద్వారా ఆయా సంఘాలకు నాలుగు లక్షల ఇరవైఐదు వేల రూపాయలు ఆదయం వచ్చిందన్నారు. ఐకెపి సిసిలు కుంట శ్రీనివాస్, నరేష్, ప్రధానోపాధ్యాయుడు ముత్తేన్న, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రాజేశ్వర్ గౌడ్, నాయకులు పల్లె శేఖర్, రాజు, ఎర్రన్న, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

## పలుగుగుట్ట ప్రాంతం కబ్జాతో గుల్ల

### యథేచ్ఛగా అక్రమంగా మొరం తరలింపు

### ప్రభుత్వ భూమి అక్రమంగా ఆక్రమణ



**ప్రజాపక్షం /నందిపేట్ :** నందిపేట్ మండల కేంద్రానికి సమీపంలో ఉన్న పలుగుగుట్టను కొందరు భూ బకాసురులు ఆక్రమించుకుంటే మరోవైపు అక్రమంగా మొరం తవ్వుకుంటు రాత్రి సమయాల్లో తరలిస్తున్న మాఫియాను అడ్డుకునేవారులేరు. ఈ సంఘటన చాలారోజులుగా సాగుతున్నా అధికారులు పట్టించుకోకపోవడం విచారకరం. రోజు లక్షల రూపాయలు మాఫియా సంపాదిస్తు కొందరిని మచ్చికచేసుకోవడంతో ఈ మొరం తరలింపు యథేచ్ఛగా సాగుతుంది. ఇదిలా ఉంటే సర్వే నెంబరు 629630ను మరో వైపు ప్రభుత్వ భూమిని ఒక్క భూ బకాసురుడు సుమారు 16 ఎకరాల వరకు ఆక్రమించుకున్నాడు. ఈ విషయంలో మైనింగ్ అధికారులు, రెవెన్యూ అధికారులు పట్టించుకోకపోవడం ఆశ్చర్యకరం. ఈ విషయంలో నందిపేట్ గ్రామస్తులు, గ్రామాభివృద్ధి కమిటి రాస్తారోకో చేసింది. మండల తహసీల్దార్‌పై చర్య తీసుకోవాలని, భూ బకాసురుడు ఆక్రమించుకున్న భూమిని ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలని జిల్లా కలెక్టర్‌ను కోరారు. ఈ విషయంలో అక్రమాలు జరిగితే చర్య తీసుకుంటామని ఆర్మూర్ ఆర్‌డివో తెలిపారు.

## ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు సంజీవ్‌కు ఘనసన్మానం

**ప్రజాపక్షం / ఆర్మూర్:** ఇటీవలే నవనాథపురం ప్రెస్‌క్లబ్ అధ్యక్షునిగా ఎన్నికల్లో గెలుపొందిన సంజీవ్ పార్దెమ్‌కు గురువారం హరిపూర్ పల్లె గ్రామాభివృద్ధి కమిటి, రామాలయ కమిటి ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్బంగా విడిసి అధ్యక్షుడు బీరయ్య, రామాలయ కమిటి అధ్యక్షుడు నరసయ్యలు మాట్లాడుతూ తమ గ్రామ వ్యక్తికి ఇంత పెద్ద పదవి వరించడంతో మాకెంతో సంతోషంగా ఉందని వారు ఇకముందు ఎన్నో ఉన్నత పదవులు అధిరోహించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నామని వారు తెలిపారు. అలాగే మాజీ ఎంపిటిసి ఎలక రంజిత్ మాట్లాడుతూ ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా సమాచారం చేరవేస్తూ నిజాన్ని నిర్భయంగా ఎప్పటికప్పుడు ప్రజలకు తెలియజేయడమే జర్నలిస్టుల పని అని వారు అభినందించారు. ప్రజలను చైతన్యం చేసేవిధంగా వార్తలు రాయాలన్నారు. అనంతరం ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు సంజీవ్ పార్దెమ్ మాట్లాడుతూ ప్రజల సమస్యలపై తమ కలం ఎప్పుడు ప్రశ్నించే గొంతుకలాగే ఉంటుందని తమ పనులను పక్కనపెట్టి నాకు ఇంత పెద్ద గొప్ప సన్మానం చేసి నేను పుట్టిన గ్రామంలో జరిపించడం నాకు ఎంతో సంతోషం కలిగించిందని అలాగే రామాలయ కమిటి సభ్యులకు విడిసి సభ్యులకు గ్రామంలో నున్న ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి ఎల్క రంజిత్, కార్యదర్శి అంకమల్ల శంకర్, కోశాధికారి బిల్డర్ శంకర్, చిగుర్ల మల్లేశ్, సుంకపాక రాజేశ్వర్, మాజీ వార్డు మెంబరు రాజాగౌడ్, సాయాగౌడ్, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రామ్సన్, ఆలయ కమిటి కోశాధికారి కపిల్ గౌడ్, సత్తయ్య, లింబాద్రి గౌడ్, సుంకపక రవి, నితిన్ రాజ్, రాగం నరేష్, గ్రామస్తులు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

## కొత్త పట్టావారు రైతు భరోసాకు దరఖాస్తు చేసుకోండి

**ప్రజాపక్షం / నందిపేట్ :** భూములు కొని రైతు భరోసా రాని రైతులు లిస్టులో వచ్చిన వారు దరఖాస్తు చేసుకోవాలని మండల వ్యవసాయ విస్తరణ అధికారులు తెలిపారు. పట్టాదారు పాస్‌బుక్, ఆధార్ కార్డు, బ్యాంకు ఖాతా జిరాక్సులు సంబంధిత విస్తరణ అధికారులకు అందజేయాలని కోరారు.

## రైతుల వద్దకే రెవెన్యూ అధికారులు

**ప్రజాపక్షం / ఆర్మూర్ :** తెలంగాణ ప్రజాపాలన ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూభారతి కొత్త ఆర్ఓ ఆర్ రెవెన్యూ చట్టం రెవెన్యూ సదస్సును గురువారం మండలంలోని చేపూర్ గ్రామంలో నిర్వహించారు. ఈ డిటి సుజాత రైతులతో మాట్లాడుతూ గతంలో భూములు ఉండి పాస్ పుస్తకంలో నమోదు కానివి అలాగే ప్రభుత్వ భూములు కొనుగోలు చేసిన పాసుబుక్కులు ఎక్కించుకోలేనివారు సాదా బైనామాలతో కొన్నవారికి రైతుల భూములు ఇబ్బంది పడకూడదని ఉద్దేశంతో తీసుకొచ్చిన కొత్త చట్టం అని డిటి సుజాత తెలిపారు. ఈ రెవెన్యూ సదస్సులో ప్రతి ఒక్క రైతు సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువచ్చి సమస్యను పరిస్కరించుకోవాలని రైతులకు విజ్ఞప్తి చేశారు. ప్రతి సమస్యకు పరిష్కారం దొరుకుతుందని ఆమె అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో ఆర్మూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సురకంటి చిన్నారెడ్డి, తాజా మాజీ సర్పంచ్ ఇందూరు సాయన్న, విడిసి అధ్యక్షుడు సారంగి శ్రీకాంత్, రెవెన్యూ అదికారులు విక్రమ్, ఆర్ఐ ప్రమోద్ తదితరులు పాల్గొన్నారు.

## చేపూర్ జడ్పిహెచ్ఎస్‌లో ఏకరూపదుస్తులు, పుస్తకాల పంపిణీ

**ప్రజాపక్షం / ఆర్మూర్ :** మండలంలోని చేపూర్ గ్రామంలో జడ్పిహెచ్ఎస్ లో ప్రధానోపాధ్యాయురాలు చేతనకుమారి ఆద్వర్యంలో గురువారం మండల అధ్యక్షుడు సురకంటి చిన్నారెడ్డి చేతుల మీదుగా ఏకరూప దుస్తులు పాఠ్యపుస్తకాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా చిన్నారెడ్డి మాట్లాడుతూ స్కూల్ తెరిచిన రోజే విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు ఏకరూప దుస్తులు పంపిణీ చేయడం చాలా గౌరవంగా ఉందన్నారు. ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలు విద్యార్థులు ఉపయోగించుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల ఛైర్మన్ మీనుగు శిరీష, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దాసరి శ్రీకాంత్, తాజా మాజీ సర్పంచ్ ఇందూరు సాయన్న, విడిసి అధ్యక్షుడు సారంగి శ్రీకాంత్, ఉపాధ్యాయులు సంగెం అశోక్, మహేందర్, రవి, వినోద్, చంద్రకళ, విక్రమ్ తదితరులు పాల్గొన్నారు.

## మున్నూరుకాపులకు మంత్రి పదవి ఇవ్వాలి

**ప్రజాపక్షం/నిజాంసాగర్‌:** రాష్ట్రంలో మున్నూరు కాపు వర్గానికి చెందిన వారికి మంత్రి పదవి ఇవ్వాలని మున్నూరుకాపు జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు డిమాండ్ చేశారు. మంత్రి వర్గ విస్తరణలో మున్నూరుకాపులకు తగిన ప రాధాన్యత ఇవ్వాలని టీపీసీసీ అధ్యక్షులు మహేష్‌కుమార్‌గౌడ్‌కు వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మున్నూరుకాపు సంఘం అధ్యక్షుడు కొండ దేవయ్య, కామారెడ్డి జిల్లా అధ్యక్షుడు ఆకుల శ్రీనివాస్, ఉపాధ్యక్షులు జయప్రదీప్, ఆయా జిల్లాలకు చెందిన అధ్యక్ష, కార్యదర్శులు, ఉపాధ్యక్షులు, సభ్యులు పాల్గొన్నారు.

## ఏకరూప దుస్తులు అందజేత

**ప్రజాపక్షం/నిజాంసాగర్‌:** మహ్మద్‌నగర్ మండలంలోని సింగితం జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు గురువారం బడిబాట కార్యక్రమంలో భాగంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వెంకటేశం ఏకరూప దుస్తులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు శ్రద్దగా చదువుకుని ఉన్నత శిఖరాలకు ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకురాలు సరస్వతి, వెంకటరామగౌడ్, ఉపాధ్యాయ బృందం, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అంగన్‌వాడీలలో చిన్నారులు, గర్భిణీలకు పౌష్టికాహారం...

**ప్రజాపక్షం/బాన్సువాడ :** బాన్సువాడ మండలంలోని ఇబ్రహీంపేట్ గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అంగన్‌వాడిలను బలోపేతం చేయడానికి అమ్మమాట అంగన్‌వాడి బాట కార్యక్రమంలో భాగంగా అంగన్‌వాడి టీచర్లు చిన్నారులతో కలిసి ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మూడు సంవత్సరాలు పైబడిన వారిని అంగన్‌వాడి కేంద్రాల్లో చేర్పించాలని ఐదు సంవత్సరాలు పైబడిన వారిని ప్రాథమిక పాఠశాలలో తమ చిన్నారులను చేర్పించాలని ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా అంగన్‌వాడి ఆవరణలోమొక్కలు నాటారు. అంగన్‌వాడి టీచర్లు పంచాయతీ జూనియర్ అసిస్టెంట్ షాబుద్దీన్ పాల్గొన్నారు.